Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 25 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 22-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# భారీ ఎన్ కౌంటర్..

- ఒడిస్సా కార్యదర్శి చలపతితో సహా 16 మంది హతం

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 16 మంది మావోయిస్టులు మృతిచెందారు. మరణించిన వారిలో ఒడిస్సా రాష్ట్ర కార్యదర్శి చలపతితో సహా పలువురు కీలక నేతలు ఉన్నారు. చిత్తూరు జిల్లా బంగారు పాలెంకు చెందిన ప్రతాపరెడ్డి రామచంద్రారెడ్డి అలియాస్ చలపతి తలపై కోటి రూపాయిల రివార్డు కూడా ఉంది.. అనేక విధ్వంసకర కార్యక్రమాలకు అతడిదే మాస్టర్ మైండ్.. 201లో మల్కన్ గిరి కలెక్టర్ వినీత్ ను కిడ్నాప్ చేసింది కూడా చలపతే..



కాగా, సోమవారం సాయంత్రం నుంచి గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో ఛత్తీస్‌గఢ్, ఒడిశా భద్రతా బలగాలు సంయుక్తంగా గాలింపు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం గరియాబంద్ అటవీ ప్రాంతంలో పోలీసులకు నక్సల్స్ తారసపడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 16 మంది మావోయిస్టులు మరణించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీగా ఆయుధాలను, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు..ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో జనవరి 19 రాత్రి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నిన్న ఇద్దరు మావోల మృతదేహాలు లభ్యమవగా.. మంగళవారం ఉదయం గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మరో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలుమార్లు జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 14కి చేరిందని పోలీసులు వెల్లడించారు.. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో భారీ నక్సలైట్ ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసులు, మావోల మధ్యా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ క్రమంలో ఇద్దరు మహిళా మావోయిస్టులు సహా మొత్తం 14 మంది నక్సలైట్లు మృతి చెందారు. ఎన్‌కౌంటర్ తర్వాత 1 సహా భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. ఒరిస్సా యాంటీ నక్సల్ ఫోర్స్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కోబ్రా సంయుక్త భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. కేంద్ర సరిహద్దు జిల్లాలైన గరియాబంద్,

మిగతా 2లో

## దావోస్‌లో పెట్టుబడుల వేట ప్రారంభించిన

# రేవంత్ బృందం

- గ్రాండ్ ఇండియా పెవిలియన్ ప్రారంభోత్సవంలో తెలంగాణ టీమ్
- కీలక ప్రసంగం చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే లక్ష్యం
- నేడు అమెజాన్, యుని లివర్, స్కై రూట్ ఏరో స్పేస్, సిఫీ టెక్నాలజీస్ ప్రతినిధులతో రేవంత్ భేటి




**దావోస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు బృందం రెండో రోజూ దావోస్‌లో పర్యటిస్తోంది. మంగళవారం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొని, కేంద్ర మంత్రులతో కలిసి గ్రాండ్ ఇండియా పెవిలియన్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రసంగం చేశారు. రాష్ట్రం అనేక రంగాల్లో దూసుకెళ్తున్నదని చెప్పారు. బయోటెక్నాలజీ, ఆగ్రో ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతిని అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు వివరించి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేశారు. అదేవిధంగా తెలంగాణ తలసరి ఆదాయం దేశంలోనే అత్యధికమని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భారత ప్రభుత్వం లక్ష్యమైన 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీలో తెలంగాణకు అధిక భాగస్వామ్యాన్ని కల్పించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు.

**రేవంత్ బృందం నేటి షెడ్యూల్...**

దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ రెండో రోజున వివిధ సదస్సులు, సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పాలుపంచుకుంటుంది. ఈనేపథ్యంలో దావోస్ లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు,

మిగతా 2లో



# నక్సల్స్ లేని దిశగా భారత్

- ఒడిశా ఎన్ కౌంటర్ లపై అమిత్ షా
- కొన ఊపిరితో నక్సలిజం
- ఎన్ కౌంటర్లతో నక్సలిజానికి ఎదురుదెబ్బ
- భద్రతా బలగాలకు కేంద్ర హోం మంత్రి అభినందనలు

**న్యూఢిల్లీ :** ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు.
దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుబెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు.
ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.

- కూటమిలో కలకలం రేపుతున్న డిప్యూటీ సీఎం అంశం
- దీనిపై మాట్లాడొద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన టీడీపీ హైకమాండ్
- సోషల్ మీడియాలో కూడా స్పందించవద్దని జనసైనికులకు జనసేన ఆదేశం
- డిప్యూటీ సీఎం అంశం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది.

## డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దు:

# జనసేన కేంద్ర కార్యాలయం



**అమరావతి:** కూటమి ప్రభుత్వ పాలన ప్రశాంతంగా కొనసాగుతున్న తరుణంలో... నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ కొందరు టీడీపీ నేతలు చేసిన డిమాండ్ చర్చనీయాంశంగా మారింది. ఈ డిమాండ్ లేవనెత్తుతున్న టీడీపీ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో జనసేన నేతలు కూడా సీన్ లోకి ఎంటర్ అయ్యారు. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పు లేదని... తమకు కూడా పవన్ ను సీఎంగా చూడాలని ఉందని వారు కౌంటర్ అటాక్ ఇచ్చారు. ఇప్పటికే ఈ అంశంపై దృష్టి సారించిన టీడీపీ హైకమాండ్ వివాదానికి

మిగతా 2లో



## అనుకున్నట్లే వలసవాదులపై

# ఉక్కుపాదం

- తొలి రోజే భారతీయులకు ట్రంప్ షాక్
- జన్మతః పౌరసత్వం రద్దుపై తొలి సంతకం
- ప్రపంచ ఆరోగ్య సంస్థకు గుడ్ బై
- కాలుష్య కంట్రోల్ ఒప్పందానికి పాతర
- క్యాపిటల్ హిల్ ఖైదీలకు క్షమా భిక్ష
- మెక్సికో సరిహద్దులు మూసివేత
- వర్క్ ఫ్రం హోం కు చెల్లు చీటి
- తొలి రోజే 78 ఆర్డర్లపై ట్రంప్ దస్త్రం

**వాషింగ్టన్ :** వాషింగ్టన్ డిసి అమెరికాలో కొత్త రాజకీయ శకం మొదలైంది. రెండోసారి ప్రెసిడెంట్‌గా ట్రంప్ వచ్చేశారు. అప్పుడు.. ఇప్పుడూ.. ట్రంప్ స్లోగన్ ఏమీ మారలేదు. ఇప్పుడు కూడా మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అంటున్నాడు. ఈసారి మామూలుగా ఉండదనే సంకేతాలి చ్చేశారు తన తొలి ప్రసంగంలోనే . అమెరికా ఫస్ట్ అనే నినాదంతో వచ్చిన ట్రంప్.. తన పాలనా అంశాల్లో అమెరికాకే తొలి ప్రాధాన్యం ఇవ్వబోతునట్లు తేల్చేశారు.

**అక్రమ వలసలపై ఉక్కుపాదం..**

అమెరికాను సేఫ్‌గా మార్చేస్తానంటున్నాడు ట్రంప్. వలసలపై దూకుడుగా నిర్ణయం

మిగతా 2లో

# కాంట్రాక్టర్‌పై చేయి చేసుకున్న ఎంపి ఈటల



**మేడ్చల్ :** ఎంపీ ఈటెల రాజేందర్ కు కోపమొచ్చింది. అది కూడా అలా ఇలా కాదు.. ఏకంగా చేయి చేసుకున్నారు. ఎప్పుడు సౌమ్యంగా మాట్లాడే ఈటెల రాజేందర్ కు ఇంతలా ఆగ్రహం వచ్చింది ఎందుకో తెలుసా.. పేదల స్థలాలను రియల్ ఎస్టేట్ బ్రోకర్లు కబ్జా చేశారనే సమాచారంతో ఇలా దాడికి పాల్పడ్డారు. వివరాలలోకి వెళితే మేడ్చల్ జిల్లా పోచారంలో మంగళవారం బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక సమస్యలపై ఈటల ఆరా తీశారు. బిజెపి నాయకులు ఒక్కొక్కరిగా సమస్యలను వివరిస్తున్న క్రమంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్ల వ్యవహారం ఈటెల రాజేందర్ దృష్టికి వచ్చింది. ఏకశిలా నగర్లో పేదల భూములను రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అక్రమంగా అక్రమిస్తున్నారని,

మిగతా 2లో



## ఇందిరమ్మ రాజ్యం కాదు.. తోడేళ్లలా ప్రాణం తీసే సర్కార్ : కెటిఆర్

- ఒకే రోజు నలుగురు అన్నదాతలు బలవన్మరణం
- ఇప్పటి వరకు తెలంగాణలో రాలిన మట్టిపూలు 406
- ఇవన్ని ప్రభుత్వం చేసిన హత్యలే
- రైతుల మనోవేదనలే మీకు మరణ శాసనం రాస్తాయి
- కన్నీళ్లే కపట సర్కార్ ను కూలదొస్తాయ్..
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

2లో



2

## మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది..

## సంజయ్ రాయ్‌కి ఉరే సరి..! కలకత్తా హైకోర్టులో అప్పీల్ చేసిన బెంగాల్ సర్కారు



2లో

# అనుకున్నట్లే వలసవాదులపై ఉక్కుపాదం

తీసుకుంటానని చెప్పారు. సరిహద్దుల నుంచి అక్రమంగా ప్రవేశించడాన్ని ఆపేస్తామని.. ఇకపై మన సంపదను మనమే అనుభవిస్తామని ట్రంప్ గట్టిగా చెబుతున్నారు. అక్రమంగా వలస వచ్చిన వేలాది మందిని బలవంతంగా సాగనంపేందుకు అమెరికా చరిత్రలోనే.. భారీ కార్యక్రమం మొదలుపెట్టబోతోంది ట్రంప్ సర్కార్. మన దేశాన్ని తిరిగి స్వాధీనం చేసుకుబోతున్నామన్న ట్రంప్.. అమెరికన్ల బలం, గర్వం, శ్రేయస్సు, గౌరవంతో.. సరికొత్త శకాన్ని ప్రారంభించబోతున్నామనే సందేశం ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను తన హయాంలో నెరవేరుస్తామని మరోసారి డొనాల్డ్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ , రష్యా యుద్ధాన్ని ఆపుతానంటూ కూడా పేర్కొన్నారు ట్రంప్..

**తొలి వేటు భారతీయుల పైనే..**

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఆయన ఏకంగా 78 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు. మన దేశంలో ప్రధానికి ఇలాంటి ఆదేశాలు స్వయంగా జారీ చేసే అధికారం ఉండదు. అమెరికా అధ్యక్షుడికి ఉంటుంది. ఇది ఇలా ఉంటే అమెరికాలోని భారతీయులకు భారీ షాక్ ఇచ్చారు.

ట్రంప్ ప్రమాణ స్వీకారం తరువాత జన్మత: పౌరసత్వం రద్దుపై సంతకం చేశారు. అమెరికాకు వలస వెళ్లిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగానే అమెరికా పౌరసత్వం వస్తుంది. చాలా మంది అమెరికాలో ఉంటూ పెళ్లి చేసుకుంటున్నారు. కొంతమంది గర్భిణీలుగా ఉంటూ.. డెలివరీ అమెరికాలో చేయించుకుంటున్నారు. కొంతమంది టూరిస్ట్ వీసాపై వచ్చి అమెరికాలో డెలివరీ చేయించుకుంటున్నారు. ఇలా ఏదో ఒక విధంగా అమెరికాలో తమ పిల్లలకు పర్మనెంట్ పౌరసత్వం వచ్చేలా చేసుకుంటున్నారు. ఇది గమనించిన ట్రంప్.. దీని వల్ల అమెరికాకి అక్రమంగా వలసలు పెరుగుతున్నాయని అంటున్నారు. ట్రంప్ జారీ చేసింది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ కావడం వల్ల ఈ ఆదేశం వెంటనే అమల్లోకి వచ్చేసింది.

**భారతీయులకు ఎదురుదెబ్బే..**

"అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మత: పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు" అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. తల్లిదండ్రుల్లో ఒకరికైనా యూఎస్ సిటిజన్ షిప్, శాశ్వత నివాసి, యూఎస్ మిలిటరీ సభ్యత్వం ఇలా ఏదోక గుర్తింపు ఉండాలని ట్రంప్ నిబంధన విధించారు.

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం అమెరికాలోని భారతీయులకు ఇబ్బందికర విషయమనే చెప్పొచ్చు.

2024 గణాంకాల ప్రకారం అమెరికాలో 54లక్షల మంది భారతీయ సంతతికి చెందిన వారు ఉన్నారు. యూఎస్ జనాభాలో 1.47శాతం మంది వారే ఉండటం గమనార్హం.

అమెరికాలో విద్య, వైద్యం, ఐటీ రంగాల్లో రాణిస్తున్న భారతీయులు ఉన్నారు. ఉద్యోగాలు, విద్యావకాశాలు, వ్యాపారాలకోసం వెళ్లినవారు ఉన్నారు. ప్రస్తుతం ట్రంప్ అధ్యక్ష పీఠాన్ని అదిరోహించడంతో హెచ్1బీ, ఎఫ్1 వీసాలు, గ్రీన్ కార్డులపై భారతీయుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో ప్రధాని నరేంద్ర మోదీతో డొనాల్డ్ ట్రంప్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. అయితే, ఈసారి భారతదేశం పట్ల ట్రంప్ వ్యవహారశైలి ఎలాఉంటుంది..? నరేంద్ర మోదీతో ఆయన సంబంధాలు గతంలోలానే కొనసాగుతాయా.. అనే అంశాలనుబట్టి భారత్ పై డొనాల్డ్ ట్రంప్ ప్రభావం ఏమేరకు ఉంటుందనేది రాబోయే కాలంలో తెలుస్తుంది.

**ప్రపంచ ఆరోగ్య సంస్థకు గుడ్ బై..**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగింది. ఇక అమెరికా ఈ సంస్థలోలో భాగం కాదు. దానికి విరాళాలు ఇవ్వదు. పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా తప్పుకుంది. ఇక అమెరికాలో కాలుష్యంపై కంట్రోల్ ఉండకపోవచ్చు. క్యాపిటల్ హిల్‌పై దాడి చేసిన 1500 మంది ఖైదీలకు క్షమాభిక్ష. ఒకప్పుడు ట్రంప్ ఆదేశాలతోనే వారు దాడి చేశారని టాక్. బైడెన్ తీసుకున్న నిర్ణయాలను రద్దు చేసిన ట్రంప్. ఫెడరల్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ రద్దు. 24 గంటలూ ఫెడరల్ ఉద్యోగులు ఆఫీసుల్లో ఉండేలా ఆర్డర్. అమెరికా దక్షిణ భాగంలో నేషనల్ ఎమర్జెన్సీ విధిస్తూ ఆర్డర్. ఇక మెక్సికో సరిహద్దుల్లో చొరబాట్లపై భారీ చర్యలు. మెక్సికో, అమెరికా సరిహద్దులలో భారీగా సైన్యం మోహరింపు.. సరైన పత్రాలు లేకుంటే నో ఎంట్రీ

# మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది...

- భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనిపిస్తోంది: సీఎం చంద్రబాబు
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు కోసం దావోస్‌లో పర్యటిస్తున్న చంద్రబాబు
- సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సీఎం

**అమరావతి:** భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి ప్రపంచ దేశాలకు మనవాళ్లు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంస ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు కోసం దావోస్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడారు. భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయన్న ఆయన... ప్రపంచ దేశాలకు మనవాళ్లు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఇంకా చంద్రబాబు మాట్లాడుతూ... "మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది. భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగింది.

1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టాను. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్వంగా ఉంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో రాజకీయ అనిశ్చితి ఉంది. కానీ, ఇండియాలో మాత్రం ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. ఇక రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. అన్ని రంగాలలో అభివృద్ధి చేశాం. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# సంజయ్ రాయ్‌కి ఉరే సరి..! కలకత్తా హైకోర్టులో అప్పీల్ చేసిన బెంగాల్ సర్కారు

**బెంగాల్ :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ ఆస్పత్రి జూనియర్ డాక్టర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్‌కి కొల్‌కతా సీబీఐ ప్రత్యేక కోర్టు సోమవారంనాడు జీవిత ఖైదు శిక్ష విధించడం తెలిసిందే. మరణించే వరకు జైల్లోనే ఉంచాలని తీర్పు ఇచ్చింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పరిగణించడం లేదంటూ న్యాయమూర్తి మరణశిక్ష విధించలేదు. సంజయ్ రాయ్‌కి మరణ శిక్ష పడకపోవడం పట్ల పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇప్పటికే అసంతృప్తి వ్యక్తంచేశారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ ఆస్పత్రి జూనియర్ డాక్టర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్‌కి కొల్‌కతా సీబీఐ ప్రత్యేక కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించడం తెలిసిందే. అయితే దోషి సంజయ్ రాయ్‌కి మరణ శిక్ష పడకపోవడం పట్ల పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇప్పటికే అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మంగళవారం (జనవరి 21) కలకత్తా హైకోర్టులో ఛాలెంజ్ చేసింది. సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు విధిస్తూ ప్రత్యేక కోర్టు ఇచ్చిన అడ్వకేట్ జనరల్ డివిజన్ బెంచ్ ఎదుట అప్పీల్ చేశారు. దీన్ని విచారణకు స్వీకరించేందుకు డివిజన్ బెంచ్ అంగీకరించింది. గత ఏడాది ఆగస్టు 9న రాత్రి ఆర్జీకర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచారానికి గురికావడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆస్పత్రి సెమినార్ రూమ్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో సంజయ్ రాయ్ హత్యాచారానికి పాల్పడ్డాడు. ఆస్పత్రి ప్రాంగణంలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్‌ని పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు దేశ వ్యాప్తంగానూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరిగాయి. ముందుగా పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ హత్యాచార కేసు దర్యాప్తు జరిపారు. అయితే కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించారు. కొల్‌కత్తాలోని ప్రత్యేక కోర్టు నిందితుడు సంజయ్ రాయ్‌ని దోషిగా తేల్చింది. అతనికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ప్రత్యేక కోర్టు సోమవారంనాడు (20 జనవరి 2025) తీర్పు వెలువరించింది. ఇది అత్యంత అరుదైన నేరం కేటగిరీకి రాదంటూ న్యాయమూర్తి పేర్కొన్నారు. అయితే దోషి సంజయ్‌రాయ్‌కి ఉరిశిక్ష పడేలా హైకోర్టులను ఆశ్రయించాలన్న డిమాండ్ పలు వర్గాల నుంచి బలంగా వినిపించింది. ఆర్జీకర్ కేసులో దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు శిక్ష పడటం పట్ల సంతృప్తి చెందడం లేదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. దోషికి మరణ శిక్ష పడాలని తాము కోరినట్లు చెప్పారు. కోర్టు తీర్పు విషయంలో తాము అసంతృప్తితో ఉన్నామని.. సీబీఐ కారణంగానే ఇలా జరిగిందన్నారు. జీవిత ఖైదు చిన్న శిక్షలాంటిదని.. ఇలాంటి నేరాలకు పాల్పడేవారిని తప్పనిసరిగా ఉరితీయాలని చెప్పారు. ఒకే వేళ ఈ కేసు బెంగాల్ పోలీసుల చేతిలోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా ప్రయత్నించేవారిమని చెప్పారు. బాధితురాలికి న్యాయం జరగాలని కోరుతున్నట్లు చెప్పారు.

# దశ తిరిగిందిరోయ్.. దండలు అమ్మిన తేనెకళ్ల సుందరికి సినిమా ఆఫర్.. హీరో ఎవరంటే..



గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఓ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. కాటుక పెట్టిన తేనె కళ్లు.. డస్కీ స్కీన్.. అందమైన చిరునవ్వు.. చూడగానే కట్టిపడేసే అందంతో మహాకుంభమేళాకు వచ్చిన ప్రజలను మంత్రముగ్దులను చేసింది. దీంతో ఆ అమ్మాయి ఓవర్ నైట్ సెన్సేషన్ అయిపోయింది. ప్రపంచంలో ఏమూల ఏం జరిగినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరలవుతున్న సంగతి తెలిసిందే. అంతేకాదు ఎంతోమందికి జీవితాన్ని ఇచ్చింది. ముఖ్యంగా నటనపై ఆసక్తి ఉండి సినీరంగంలోకి రావాలనుకునేవారికి ఎంతో ఉపయోగపడింది. సోషల్ మీడియాలో ఫోటోస్, వీడియోస్ షేర్ చేస్తూ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. నెట్టింట రీల్స్, షార్ట్ ఫిల్మ్స్ చేసి ఇప్పుడు ఇండస్ట్రీలో హీరోయిన్లుగా చక్రం తిప్పుతున్న తారల గురించి చెప్పక్కర్లేదు. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఓ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. కాటు దిద్దిన అందమైన తేనె కళ్లు.. డస్కీ స్కీన్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో మహా కుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్ అవుతుంది. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో దండలు అమ్ముకుంటున్న ఆ అమ్మాయి అందానికి ఫిదా అయిన కొందరు.. వెంటనే తన ఫోటోస్ నెట్టింట షేర్ చేయడ ంతో చాలా ఫేమస్ అయిపోయింది. ఆ అమ్మాయి పేరు మోనాలిసా. మధ్యప్రదేశ్ ఇండోర్ కు చెందిన ఆ అమ్మాయి కుంభమేళాలో దండలు అమ్ముకోవడానికి తన కుటుంబంతో కలిసి వచ్చింది. అయితే ఆమె తేనెకళ్లు.. చూడచక్కని రూపం చూసి ఫిదా అయిన కొందరు ఆ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో చాలా పాపులర్ అయ్యింది. ఇక ఇప్పుడు మోనాలిసా రూపం పూర్తిగా మారిపోయింది.

తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఆ అమ్మాయికి బాలీవుడ్ నుంచి మంచి ఆఫర్ వచ్చినట్లుగా తెలుస్తోంది. మోనాలిసా.. చిన్నప్పటి నుంచి దండలు అమ్ముతూ తన తల్లిదండ్రులకు సాయం చేస్తుంది. ఈ క్రమంలోనే కుంభమేళాలో తన కుటుంబంతో కలిసి దండలు విక్రయిస్తున్న ఆ అమ్మాయి నెట్టింట పాపులర్ కావడంతో ఇప్పుడు ఆమెకు బాలీవుడ్ ఇండస్ట్రీలో సినిమా ఛాన్స్ ఇచ్చారట. డైరెక్టర్ సనోజ్ మిశ్రా త్వరలోనే ఆ అమ్మాయిని కలవనున్నారని టాక్. సనోజ్ మిశ్రా మాట్లాడుతూ.. మోనాలిసా రూపం.. ఆమె అమాయకత్వాన్ని చూసి తాను ఫిదా అయ్యాయని.. తనకు డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రం లో ఛాన్స్ ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు.

ఈ సినిమా కోసం ఇలాంటి అమ్మాయినే వెతుకుతున్నానని.. ఇందులో రైతు కూతురి పాత్ర కోసం మోనాలిసా సెట్ అవుతుందని.. త్వరలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లి ఆమెను కలవనున్నట్లు తెలిపారు. మోనాలిసాకు యాక్టింగ్ నేర్పిస్తామని అన్నారు. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ స్టార్ రాజ్ కుమార్ రావు అన్నయ్య అమిత్ రావు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నట్లు టాక్.

# కరోనాతో అనాథలైన చిన్నారులకు అండగా మోదీ సర్కారు..!




కరోనా మహమ్మారి ఓ పీడకలగా మిగిలింది. కోవిడ్-19 వైరస్ బారినపడి పలువురు మృతి చెందగా.. వారి పిల్లలు అనాథలుగా మారారు. వారి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్ ఏర్పాటు చేశారు. అనాథ పిల్లలకు అండగా నిలిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసింది. ఈ పథకం కింద 4500 మంది లబ్ధిపొందుతున్నారు. కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు మోదీ సర్కారు అండగా నిలిచింది. దాదాపు 4,500 మంది అనాథ చిన్నారుల సంక్షేమానికి పీఎం కేర్స్ ఫండ్ రూ.346 కోట్లు ఖర్చు చేసినట్లు 2022-23 సంవత్సరానికి సంబంధించిన తాజా ఆడిట్ నివేదిక వెల్లడించింది. 2020 మార్చి 11 నుంచి 2023 మే 5 వరకు కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులకు అండగా నిలిచేందుకు 2021 మే 29న ప్రధాని నరేంద్ర మోదీ (%ూవీ ఛీఱతీవఅ‌తీఱ వీశీఱ%) పీఎం కేర్స్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. అనాథ చిన్నారుల సంక్షేమంతో పాటు సరైన భద్రత కల్పించే లక్ష్యంతో ఈ స్కీమ్‌ను ప్రారంభించారు. ఆరోగ్య బీమా కల్పించడంతో పాటు సరైన విద్యా వసతులతో అనాథ చిన్నారులు తమ జీవితంలో సొంత కాళ్లపై నిలబడేలా ఊతమివ్వడం ఈ పథకం లక్ష్యం. అనాథ చిన్నారులకు 23 ఏళ్ల వయస్సు వరకు అండగా ఉంటూ అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో ఈ పథకం పనిచేస్తోంది. తాజా గణాంకాల మేరకు ఈ పథకం కింద దేశ వ్యాప్తంగా దాదాపు 4,500 మంది అనాథ చిన్నారులు లబ్ధిపొందున్నారు. దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన 855 మంది చిన్నారులు లబ్ధి పొందుతున్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి 467 మంది, మధ్యప్రదేశ్ నుంచి 433 మంది చిన్నారులు లబ్ధిదారులుగా ఉన్నారు. ఇక దక్షిణ భారత్ నుంచి అత్యధికంగా తమిళనాడు నుంచి 426 మంది చిన్నారులు లబ్ధి పొందుతుండగా.. ఆంధ్ర ప్రదేశ్ నుంచి 351 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఈ పథకం కింద ఒక్కో అనాథ చిన్నారికి తిండి, బస వసతులు, పునరావాసం కోసం రూ.10 లక్షల విలువైన ఆర్థిక సాయం కల్పిస్తున్నారు. చిన్నారులకు స్కూల్స్‌లో అడ్మిషన్, ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, ఒకటో తరగతి నుంచి 12 వరకు చదివే విద్యార్థులకు రూ.20,000 వరకు వార్షిక స్కాలర్‌షిప్ తదితర వసతులు కూడా కల్పిస్తున్నారు. కరోనా మహమ్మారి ఓ పీడకలగా మాగిలిపోయింది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా కరోనా దెబ్బకు భారీ సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. తల్లిదండ్రులను కోల్పోయిన పలువురు చిన్నారులు అనాథలుగా మారారు. వారికి అండగా నిలిచేందుకు ప్రధాని మోదీ ప్రారంభించిన పీఎం కేర్స్ పథకం ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది.

# భారీ ఎన్ కౌంటర్..

నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించాయి. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సోమవారం ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఈ తెల్లవారుజామున గాలింపులో మరో 12 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో మృతుల సంఖ్య 14కు చేరింది. కాల్పుల్లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాల్పుల అనంతరం భారీస్థాయిలో ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. ఈ ఆపరేషన్‌లో వెయ్యికి పైగా భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు సమాచారం. ఎన్‌కౌంటర్‌లో కీలక నేతలు మృతి చెందారు. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఉన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన చలపతి అలియాస్ రామచంద్రారెడ్డిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది.

# దావోస్‌లో పెట్టుబడుల వేట ప్రారంభించిన రేవంత్ బృందం

రాష్ట్ర అధికారులు సమావేశమవనున్నారు. అమెజాన్, యుని లివర్, స్కై రూట్ ఏరో స్పేస్, సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరుపుతారు. అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సారథ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు.

ప్రధానంగా ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనుంది. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకోనుంది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రానికి ఈసారి భారీ పెట్టుబడులు వస్తాయనే అంచనాలున్నాయి.

# డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దు : జనసేన కేంద్ర కార్యాలయం

ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంది. ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జరీ చేసింది. మరోవైపు ఇదే అంశంపై జనసేన కేంద్ర కార్యాలయం కూడా స్పందించింది. డిప్యూటీ సీఎం అంశంపై జనసేన నేతలు, కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికైనా ఈ వివాదానికి ముగింపు పడుతుందేమో వేచి చూడాలి.

# ఇందిరమ్మ రాజ్యం కాదు.. తోడేళ్లలా ప్రాణం తీసే సర్కార్ : కెటిఆర్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పాలనపై మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదిది.. తోడేళ్ళలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమిది! అంటూ ఘాటు విమర్శలు చేశారు. ట్విట్టర్ వేదికగా రైతుల ఆత్మహత్యలపై స్పందించారు. ఒకే రోజు నలుగురిని పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది! రైతు రాజ్యం కాదిది..రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిది!. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు. రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి. వారి కన్నీళ్లే కపట సర్కార్ ను కూల్చి వేస్తాయి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# కాంట్రాక్టర్ పై చేయి చేసుకున్న ఎంపి ఈటల

అంతేకాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బిజెపి నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇక అంతే ఈటెల రాజేందర్ కు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అక్కడే కదా రియల్ ఎస్టేట్ బ్రోకర్ని పిలిచి ఏకంగా చేయి చేసుకున్నారు. ఈటెల రాజేందర్ బ్రోకర్ చంప పగలగొట్టడంతో స్థానిక బిజెపి నాయకులు కూడా అదే తరహాలో అతనిపై దాడికి పాల్పడ్డారు.. పేదల భూములను కబ్జా చేస్తే సహించేది లేదని, ఇటువంటి వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈటల డిమాండ్ చేశారు. ఎంపీ ఈటెల దాడికి పాల్పడిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి ఈ వ్యవహారంపై ఆ రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఒకేసారి డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు ఎంపికైన ఆరుగురు అమ్మాయిలు.. ఇదేలా సాధ్యమైందంటే?




డ్రీమ్ అంటే కలలో వచ్చేది కాదు.. మిమ్మల్ని నిద్ర పోకుండా చేసేదని అబ్దుల్ కలాం అన్నమాటలు.. బహుశా ఈ అమ్మాయిలు మనో ఫలకం మీద బలంగా రాసుకున్నారేమో. ఏకంగా ఏకేసారి ఆరుగురు అమ్మాయిలు డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు ఎంపికయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఈ పరీక్షల్లో సత్తాచాటి అందరినీ అబ్బురపరిచారు.. పరీక్షలపై అమ్మాయిలలో ఆసక్తి పెరుగుతోంది. ఈ పరీక్షల్లో కూడా వారు అగ్రస్థానంలో నిలుస్తున్నారు. తాజాగా మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష 2022 ఫలితాలు విడుదలవగా ఇందులో 394 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇందులో ఒకరిద్దరు కాదు ఇద్దరు కాదు మొత్తం 6 మంది అమ్మాయిలు టాప్ టెన్ ర్యాంకులు సాధించడం విశేషం. ఈ పరీక్షలో దీపికా పాటిదార్ అనే అమ్మాయి ఏకంగా 902.75 మార్కులతో టాపర్‌గా నిలిచింది. దీపికా పాటిదార్ మధ్యప్రదేశ్‌లోని దేవాస్ నివాసి. %వీూరాజ% పరీక్ష 2022లో దీపికా పాటిదార్‌తో పాటు టాప్-10 ర్యాంకులు కొల్లగొట్టిన ర్యాంకర్లు ఎవరో ఇక్కడ తెలుసుకుందాం..మధ్యప్రదేశ్ పీసీఎస్ 2022 పరీక్షలో సురభి జైన్ మూడో స్థానంలో నిలిచింది. ఆమెకు 893 మార్కులు వచ్చాయి. మహిమా చౌదరి 888.50 మార్కులతో నాలుగో స్థానం సాధించింది. మెయిన్ పరీక్షలో మొత్తం 1400 మార్కులకు 778.50 మార్కులు రాగా, 175 మార్కుల ఇంటర్వ్యూలో 110 మార్కులు వచ్చాయి. ఇక షాను చౌదరి మొత్తం 885.50 మార్కులతో ఆరో ర్యాంకు సాధించింది. ఆమెకు మెయిన్ పరీక్షలో 783.50 మార్కులు, ఇంటర్వ్యూలో 102 మార్కులు వచ్చాయి. ఈ పరీక్షలో స్వాతి సింగ్ 884.75 మార్కులతో 7వ స్థానంలో నిలిచింది. మెయిన్ పరీక్షలో 749.75 మార్కులు, ఇంటర్వ్యూలో 135 మార్కులు వచ్చాయి. కవితా దేవి యాదవ్ 882.75 మార్కులతో 9వ స్థానంలో నిలిచింది. మెయిన్ పరీక్షలో 772.75 మార్కులు, ఇంటర్వ్యూలో 110 మార్కులు వచ్చాయి. మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకారం.. టాప్-10లో వచ్చిన ఈ ఆరుగురు అమ్మాయిలు డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు ఎంపికయ్యారు. 2022 పరీక్షలో మొత్తం నలుగురు అబ్బాయిలు మాత్రమే టాప్-10లో నిలిచారు. ఆదిత్య నారాయణ్ తివారీ 897.50 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మెయిన్ పరీక్షలో 767.50 మార్కులు, ఇంటర్వ్యూలో 130 మార్కులు వచ్చాయి. ధరమ్ ప్రకాష్ మిశ్రా 885.75 మార్కులతో ఐదో స్థానం సాధించగలిగాడు. మెయిన్ పరీక్షలో 770.75 మార్కులు, ఇంటర్వ్యూలో 115 మార్కులు వచ్చాయి. ఉమేష్ అవస్తీ 883.50 మార్కులతో 8వ స్థానం సాధించాడు. మెయిన్ పరీక్షలో 759.50 మార్కులు, ఇంటర్వ్యూలో 124 మార్కులు సాధించాడు. ప్రత్యూష్ శ్రీవాస్తవ 878.50 మార్కులతో 10వ స్థానంలో నిలిచాడు. మెయిన్ పరీక్షలో 733.50 మార్కులు, ఇంటర్వ్యూలో 145 మార్కులు వచ్చాయి. వీరంతా అహొరాత్రులు కష్టపడి చదివి తమ కలల కొలువును సొంతం చేసుకున్నారు.

## ఎడిటోరియల్

# ఇకనైనా స్వేచ్ఛావాయువులు వీచాలి!



ఇజ్రాయెల్- హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో ఈ ఒప్పందం సాకారం కానున్నదనే నమ్మకం అందరిలోనూ కలుగుతోంది. వారం రోజుల క్రితం ఒప్పందం కుదిరిందనే వార్తలు వెలువడినా, కాలికి వేస్తే వేలికి, వేలికి వేస్తే కాలికి అన్న చందంలో మడత పేచీలు పెట్టడంలో సిద్ధహస్తుడిగా పేరుగాంచిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మరిన్ని రాయితీలు పొందేందుకు వీలుగా ఒప్పందంలోని అంశాలనుంచి హమాస్ వెనక్కు తగ్గుతోందని, అందువల్ల ఒప్పందం ఇంకా పూర్తిస్థాయిలో కుదరలేదని ప్రకటించడంతో ఈ ఒప్పందం అమలుపై నీలినీడలు అలముకున్నాయి. తాజాగా ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో కాల్పుల విరమణకు ముందడుగు పడింది. ఇక పూర్తిస్థాయి మంత్రివర్గం, ఆ తర్వాత ఇజ్రాయెల్ సుప్రీం కోర్టు సరేనంటే ఒప్పందం గట్టెక్కినట్టే! మూడు దశలలో అమలు కానున్న కాల్పుల విరమణ ఒప్పందం తొలి దశలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న 33 మంది బందీలను విడుదల చేస్తే, ఇజ్రాయెల్ తమ జైళ్లలో బంధించిన పాలస్తీనియన్లలో కొందరిని వదిలిపెడుతుంది. రెండో దశలో గాజానుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగుతాయి. ఆపై మూడో దశలో భాగంగా ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో గాజా పునర్నిర్మాణ కార్యక్రమం మొదలవుతుంది. రెండో దశలో చేపట్టవలసిన కార్యాచరణపై రెండు వారాల్లో మరో దఫా చర్చలు మొదలవుతాయి. తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలోని అంశాలేవీ కొత్తవి కావు. ఇవే అంశాలపై గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌ను దారికి తెచ్చేందుకు ఖతార్, ఈజిప్టు, అమెరికా దేశాలు అనేక విఫల ప్రయత్నాలు చేశాయి. మరి, ఇప్పుడే ఇజ్రాయెల్ ఎందుకు సరేనన్నట్లు? అమెరికా అధ్యక్ష పీఠాన్ని రేపు అధిరోహించబోతున్న డొనాల్డ్ ట్రంప్ తాను పదవీ ప్రమాణం చేయడానికి ముందే యుద్ధం పరిసమాప్తి కావాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అటు మిత్రదేశమైన ఇజ్రాయెల్‌ను, ఇటు ఉగ్రవాద సంస్థ హమాస్ ను హెచ్చరించిన నేపథ్యంలో నెతన్యాహూ దిగివచ్చినట్లు తెలుస్తోంది. సంకీర్ణ ప్రభుత్వాధినేతగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న నెతన్యాహూకు ట్రంప్ అధికారంలోకి వస్తే పదవీగండం తప్పదని గ్రహించి ఉండవచ్చు. ఈ ముందుచూపే నెతన్యాహూను కాల్పుల విరమణవైపు మొగ్గేలా చేసిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గాజాలో చేయవలసిన విధ్వంసమంతా చేసేశాక, 46 వేల మందికి పైగా అమాయకుల ప్రాణాలు హరించాక ఇప్పుడు ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు దిగిరావడంవల్ల గాజావాసులకు ఏం ఒరిగినట్లు? అని ప్రశ్నించుకుంటే ఏడాదిన్నరగా బాంబుదాడుల మధ్య బితుకుబితుకుమంటూ గడిపిన ప్రజలు కనీసం బయటకు వచ్చి శిథిలమైన తమ నివాసాలను చూసుకోవచ్చు. ప్రాణాలు కోల్పోయిన తమవారికోసం స్వేచ్ఛగా ఓ కన్నీటిబొట్టు విడవవచ్చు. అంతకుమించి, ఆకలిదప్పులతో అలమటించిపోతున్న తమ పిల్లలకు కాస్త తిండిపెట్టి కడుపు నింపవచ్చు. తాజాగా అమలు కానున్న కాల్పుల విరమణ ఒప్పందం వల్ల గాజాకు ప్రతి రోజూ ఇకపై 600 ట్రక్కుల ఆహార పదార్థాలు, ఇతరత్రా సాయం అందుతాయి. ఈ యుద్ధం కారణంగా 20 లక్షల మంది గాజావాసులు స్వస్థలాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఇప్పుడు వారంతా మళ్లీ స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇజ్రాయెల్ పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు దాడి జరిపి 1200 మంది ఇజ్రాయెలీలను బలిగొన్నారు. 250 మందిని బందీలుగా చేసుకున్నారు. దీంతో భగ్గుమన్న ఇజ్రాయెల్ సాగించిన ముప్పేట దాడి.. గాజావాసులకు తీరని దుఃఖాన్ని, జీవితాంతం వెంటాడే చేదు జ్ఞాపకాలనూ మిగిల్చింది. ఇప్పుడు వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అయినవాళ్లనూ, ఇల్లూవాకిళ్లనూ కోల్పోయి నడివీధిలో నిలబడిన గాజా ప్రజలను ఆదుకునేందుకు ప్రపంచదేశాలు ముందుకు రావలసిన సమయమిది. ఐక్యరాజ్యసమితితో చేతులు కలిపి, గాజా పునర్నిర్మాణానికి నడుం బిగించాలి. ఈ క్రమంలో గాజా పునర్నిర్మాణానికి 123 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించిన ఐరోపా సమాఖ్యను అభినందించాలి. ఇదే విధంగా అన్ని దేశాలూ మానవతాసాయాన్ని ప్రకటించి, గాజాను ఒడ్డున పడేసేందుకు తమ వంతు కృషి చేయాలి. మరో రెండు వారాల్లో శాశ్వత కాల్పుల విరమణ కోసం మొదలు కానున్న చర్చలు సఫలీకృతం కావాలన్నది శాంతికాముకుల, మానవతావాదుల ఆశ, ఆకాంక్ష. అది నెరవేరాలని ఆశిద్దాం.

# ఉద్యమంతో దిగివచ్చిన కేంద్రం



దాదాపు గత ఏడాదిగా రైతులు తమ డిమాండ్ల సాధనకు సాగిస్తున్న ఉద్యమానికి ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పలేదు. గత ఏడాది ఫిబ్రవరి 13 నుంచి ఎస్‌కెఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా బ్యానర్ల కింద రైతులు పంజాబ్ హర్యానా మధ్య శంభు, ఖనౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద నిరసనలు సాగిస్తున్నారు. అయితే సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) కన్వీనర్‌గా ఉన్న జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ (70) గత నవంబర్ 20 నుంచి ఎలాంటి కనీస వైద్యసాయం అందకుండా నిరాహార దీక్ష కొనసాగించడం కేంద్ర వెన్నులో చలిపుట్టించింది. అంతే రైతులు గత ఏడాది కాలంగా సాగిస్తున్న ఉద్యమానికి ఇప్పుడు కేంద్రం నుంచి కదలికి రావడం చూస్తుంటే ఇన్ని నెలలుగా రైతులంటే కేంద్ర దృష్టిలో ఎంత చులకనగా ఉన్నారో తెలుస్తుంది. క్షీణిస్తున్న ఆయన ఆరోగ్యంపై అత్యున్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.గత డిసెంబర్, ఈ ఏడాది జనవరిలో మూడు తేదీల్లో తీసుకున్న దల్లేవాల్ రక్తనమూనాల ఆధారంగా దర్యాప్తు చేపట్టింది. దల్లేవాల్ నిరాహార దీక్షలో కొనసాగుతున్నా ఆయన ఆరోగ్య పారామితులు ఎలా మెరుగుపడుతున్నాయని కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) మెడికల్ బోర్డు నుండి అభిప్రాయం కోసం అతని ఆరోగ్య నివేదికల కాపీని పరిశీలించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని కోరింది. దల్లేవాల్‌ను తాత్కాలిక ఆస్పత్రికి మార్చేలా ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2 లోగా ఆయనకు ఎలాగైనా వైద్య సాయం అందించాలని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చినా ఫలించలేదు. దల్లేవాల్ నిరాహార దీక్ష ఎక్కడా ఆగలేదు. దీంతో ఫిబ్రవరి 14న చండీగఢ్ వేదికగా చర్చలకు రావాలంటూ కేంద్రం ఆహ్వానించడం చెప్పుకోదగ్గ పరిణామం. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ప్రియరంజన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు దల్లేవాల్‌ను, సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ప్రతినిధులను కలుసుకుని చర్చలు జరుపుతారు. ఈ నేపథ్యంలో గత 55 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష సాగిస్తున్న తమ సంయుక్త కిసాన్‌మోర్చా కన్వీనర్ జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ (70)ను కనీస వైద్యం పొందేందుకు రైతులంతా కలిసి బలవంతంగా ఒప్పించారు.దల్లేవాల్‌కు సంఘీభావంగా నిరాహార దీక్షలు సాగిస్తున్న 121 మంది రైతులు కూడా తమ దీక్షలను విరమించారు. అయితే దల్లేవాల్ కూడా దీక్ష విరమించినట్టే అని అనుకోరాదు. తాము కోరుతున్న డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతుందని రైతు నేతలు స్పష్టం చేయడం ఈ సందర్భం గా గమనార్హం. అలాగే జనవరి 26న నిర్వహించ తలపెట్టిన ట్రాక్టర్ మార్చ్ కార్యక్రమం యథాతథంగా జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రం చర్చలకు పంపిన ఆహ్వానంపై రైతులు ఒక విజయంగా భావించడం లేదు. కానీ మూసుకున్న కేంద్ర ప్రభుత్వ తలుపులను తెరిపించగలిగాం అని పంజాబ్ రైతులు వ్యాఖ్యానించారు. ఇంతవరకు అన్నదాతల ఆందోళనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. పైగా ఉద్యమాలను ఉక్కుపాదంతో తొక్కివేయడానికి కేంద్రం ఎంతగా ప్రయత్నించిందో, ఉద్యమకారులను దేశద్రోహులుగా నేరస్తులను చేసి జైళ్లలో ఎలా మగ్గబెట్టిందో అందరికీ తెలిసిందే.లాఠీఛార్జీ, బాష్పవాయు ప్రయోగం, బారికేడ్లతో అడ్డంకులు, అరెస్టులు, అక్రమ కేసులు బనాయింపులు జరిగాయి. దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్షను నీరుకార్చడానికి కేంద్రం ప్రయత్నించింది. రైతులను బుజ్జగించడానికి ఇటీవల డై అమోనియం ఫాస్ఫేట్ ఎరువుపై అదనపు రాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు గొప్పగా చెప్పుకొంది. అయినా రైతులకు ఉపశమనం కలగలేదు. వ్యవసాయానికి ఎరువులు ఎంత అవసరమో, పంటలు పండిన తరువాత వాటికి గిట్టుబాటు ధర కల్పించడం కూడా అంతే అవసరం. పంటలు అమ్ముడుపోనప్పుడు ఎన్ని ఎరువులు వేసి, ఎన్ని రుణాలు ప్రభుత్వం అందించినా రైతుకు మేలు చేయదు సరికదా నిరాశా నిస్పృహలకు దారి తీస్తుంది. పంట అన్నది రైతుల కష్టఫలం. ఇందులో అన్యాయం జరిగితే రైతు బతుకు నిలవదు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకు దల్లేవాల్ నిరసన దీక్ష కొనసాగుతుందని సుప్రీం కోర్టుకు కూడా రైతు నాయకులు చెప్పారు. ఒకవంక రైతులను చర్చలకు కేంద్రం ఆహ్వానించినా కేంద్రంపై రైతునాయకులకు పూర్తి విశ్వాసం కలగడం లేదు.ఎందుకంటే మరోవంక మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు చట్టాలను తిరిగి అమలు చేయడానికి ప్రయత్నాలు సాగిస్తోందని తెలుస్తోంది. ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్త పాలసీ కాపీలు పంపారని ఆమ్‌ఆద్మీ చీఫ్, మాజీ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించిన సంగతి తెలిసిందే. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని కేంద్రం ఇటీవల ప్రకటించింది. ఈ పాలసీ ప్రకారం మూడు వ్యవసాయ చట్టాలను ఎలాగోలా అమలు చేయాలన్నదే కేంద్ర యంత్రాంగం తంత్రం. ఇదిలా ఉండగా రైతులు తమ డిమాండ్ల సాధనే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఫిబ్రవరి 14న ప్రభుత్వంతో చర్చలు జరిపేటప్పుడు రైతులకు రుణమాఫీ చేయాలని, స్వామినాథన్ కమిటీ సూచించిన సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా చర్చకు రానున్నాయి. ఇంతేకాకుండా కేంద్రం ప్రభుత్వం గతంలో రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# మయన్మార్‌లో జుంటా




మయన్మార్ విషయంలో భారతదేశం తన విధానాన్ని తిరిగి అంచనా వేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. భారత దేశానికి ఈశాన్య ప్రాంతం భద్రతతో పాటు మయన్మార్‌తో సంబంధం ఉన్న ప్రాజెక్టుల కనెక్టివిటీకి సంబంధించిన ప్రయోజనాలు కూడా ఎంతో ముఖ్యం. మయన్మార్‌లోని అరాకన్ ఆర్మీ మయన్మార్ బంగ్లాదేశ్‌ల మధ్యగల దాదాపు 270 కిలోమీటర్ల సరిహద్దుపై పట్టు సాధించింది. రోహింగ్యా కమ్యూనిటీ కూడా అరాకన్ ఆర్మీకి మద్దతు ఇస్తుండడంతో ఈశాన్య భారతం – బంగ్లాదేశ్‌ల మధ్య సరిహద్దుల్లో మరో కొత్త దేశం ఆవిర్భవించే సూచనలు కన్పిస్తున్నాయి. తొలిసారిగా మయన్మార్‌లోని జుంటా సర్కార్ మయన్మార్, –బంగ్లాదేశ్‌లను విభజించే 270 కిలోమీటర్ల భూభాగంపై పట్టుకోల్పోయింది. ప్రస్తుతం ఈ ప్రాంతం అంతా అరాకన్ ఆర్మీ కంట్రోల్‌లో ఉంది.బార్డర్ గార్డ్ పోలీస్ 5 లేదా బిజిపి 5 అనేది మయన్మార్ జుంటా సైన్యం స్థావరం. బంగ్లాదేశ్‌తో మయన్మార్‌కు గల సరిహద్దుల్లో కీలక నార్నర్న్ రఖైన్ స్టేట్ ఈ ప్రదేశంలో ఉంది. బిజిపి 5 ఆర్మీ ఈ ప్రాంతంలో గతంలో ముస్లిం రోహింగ్యా గ్రామం మోయ తు గ్యీ లో తిష్టవేసింది. 2017 లో మయన్మార్ జుంటా సైనిక దళాలు రోహింగ్యాలపై సాగించిన దారుణ మారణకాండలో ఈ గ్రామం తగులపడిపోయింది. రోహింగ్యాలు పరారయ్యారు. ఆ ఏడాది సెప్టెంబర్ సైన్యం తగులపెట్టిన గ్రామాలలో ఈ గ్రామం మొదటిది. సైన్యం సాగించిన మారణకాండలో చాలా మంది చనిపోగా, ఎందరో రోహింగ్యాలు పరారైపోగా.. ఆ అవశేషాలు గ్రామంలో ఇప్పటికీ ఉన్నాయి.రాకన్ ఆర్మీ మయన్మార్‌లో సైన్యంపై సాగించిన సాయుధ పోరాటం కారణంగా బిజిపి 5 వారి స్వాధీనం అయింది. 2009లో ఏర్పడిన అరాకన్ ఆర్మీ.. మయన్మార్ లో ఆవిర్భవించిన బలమైన తిరుగుబాటు గ్రూప్‌లలో కీలకమైంది. రఖైన్ స్టేట్‌లోని యువకులు దీనికి బలం ఒకప్పుడు చైనా సరిహద్దుల్లోనూ దేశం ఇతర ప్రాంతాలలోనూ పనుల కోసం వలసపోయిన రఖైన్ స్టేట్ యువకులు అరాకన్ ఆర్మీలో కీలకం అయ్యారు. అరాకన్ ఆర్మీలోని మూడు సాయుధ గ్రూప్‌లలో కీలక భాగస్వామి అయింది. ఈ కూటమి వల్లనే గత సంవత్సరం మయన్మార్ జుంటా ఎన్నో ఓటములను ఎదురు చూసింది. ఈ కూటమిలోని మరో రెండు సభ్యులైన సాయుధ గ్రూప్‌లు సరిహద్దుల్లోనే షాన్ స్టేట్‌లో పట్టు సాధించాయి. కానీ, అరాకన్ ఆర్మీ 8 ఏళ్ల క్రితం రఖైన్ స్టేట్‌లో పట్టు సాధించి స్వయంపాలన కోసం గట్టి కృషి చేస్తోంది. పేదరికం, ఒంటరితనం, రఖైన్ జనాభా మగ్గిపోతోంది. ఇది ప్రజలలో ఆగ్రహాన్ని రగిల్చింది. మయన్మార్ కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసిందని వారు ఆగ్రహించారు. అరాకన్ ఆర్మీ స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, పాలన సాగించేందుకు యత్నిస్తోంది. అయితే ఈ గ్రూప్ అక్కడి ప్రజలకు పూర్తిగా సొంతంగా ఆహారం, ఆవాసం కల్పించగలదా అన్నది అనుమానాస్పదమే. అరాకన్ ఆర్మీ రోహింగ్యా జనాభా విషయంలో ఎలా వ్యవహరిస్తుందో చూడాలి. 2017లో దాదాపు ఏడు లక్షల మంది రోహింగ్యాలను అప్పటి సైన్యం తరిమివేసింది. అయినా.. రఖైన్ స్టేట్‌లో ఇప్పటికీ ఆరు లక్షల మంది రోహింగ్యాలు ఉన్నారు.అరాకన్ ఆర్మీ రోహింగ్యా మిలిటెంట్ గ్రూప్‌లతో పోలిస్తే.. క్లిష్ట పరిస్థితిలో ఉన్నారు. రోహింగ్యా గ్రూప్ బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల్లో విస్తరించి ఉన్నారు. అనూహ్యంగా రోహింగ్యాలు తమ మయన్మార్ మిలిటరీ పక్షం వహిస్తూ అరాకన్ ఆర్మీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. అరాకన్ ఆర్మీ, రోహింగ్యాలను వేధించడంలో సైన్యం ట్రాక్ రికార్డు ఒకే విధంగా ఉన్నా, అరాకన్ ఆర్మీ స్వాధీనం చేసుకున్న పట్టణాల నుంచి రోహింగ్యాలను వెళ్లగొట్టడం ఓ కారణం. అలాగే, అలా వెళ్లగొట్టిన రోహింగ్యాలను అరాకన్ ఆర్మీ వెనక్కి అనుమతించకపోవడం మరో కారణం. అరాకన్ ఆర్మీ తమ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో ఏర్పడే కేంద్ర ప్రభుత్వంలో అన్ని కమ్యూనిటీలకూ స్థానం కల్పిస్తామని స్పష్టం చేస్తోంది. అయితే, రోహింగ్యాలు సైన్యం పక్షాన వహించి పోరాడడాన్ని నిరసిస్తోంది. ఆగస్టులో చాలా మంది రోహింగ్యాలు చాలా మంది మహిళలు, పిల్లలతో బంగ్లాదేశ్‌కు పరారయ్యేందుకు యత్నించగా అరాకన్ ఆర్మీ సైనిక స్థావరాల నుంచి, డ్రోన్ల ద్వారా బాంబులు విసిరి చంపివేసింది.గత చరిత్ర చూస్తే.. రఖైనా గిరిజనులు మొదటి నుంచి మయన్మార్ జుంటా సైన్యానికి మద్దతుగా నిలిచి, రోహింగ్యాలపై మారణకాండలో పాల్గొన్నవారే. ప్రస్తుతం రోహింగ్యాలు, అరాకన్ ఆర్మీ సంబంధాలు ఎలా ఉంటాయో చూడాలి. మయన్మార్‌లోని రఖైన్ స్టేట్ లో కార్యకలాపాలు సాగిస్తున్న తిరుగుబాటు అరాకన్ ఆర్మీ బంగ్లాదేశ్ సైన్యంతో సన్నిహిత సంబంధాలే ఉన్నాయి. ముఖ్యంగా డిసెంబర్ రెండో వారంలో మాంగ్ డావ్ పతనం తర్వాత ఈ సంబంధాలు హెచ్చాయి. అరాకన్ ఆర్మీ బంగ్లా నుంచి సరఫరాలు పొందేందుకు కృషి చేస్తోంది. మరో పక్క బంగ్లాదేశ్ ఆర్మీలోని 10వ ఇన్ఫెంట్రీ డివిజన్‌కు చెందిన సీనియర్ అధికారులు, అరాకన్ ఆర్మీ ప్రతినిధులతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నా%ొ% రోహింగ్యా జనాభాకు సేఫ్ జోన్ ఏర్పాటు చేయాలని అరాకన్ ఆర్మీకి సూచిస్తున్నారు.డిసెంబర్ 19న బ్యాంకాక్‌లో థాయిలాండ్, మయన్మార్, బంగ్లాదేశ్, చైనా, లావోస్, కంబోడియాకు చెందిన విదేశాంగ మంత్రిత్వశాఖల అధికారుల సమావేశం అనంతరం బంగ్లాదేశ్ సైన్యం అరాకన్ ఆర్మీతో ఫీల్ స్థాయిలో సంబంధాలు ఏర్పాటు చేసుకుంది. బంగ్లాదేశ్ సెక్యూరిటీ ముఖ్యంగా రోహింగ్యాలకు సేఫ్ జోన్ ఏర్పాటు పైనే పట్టుపడుతున్నారు. గత డిసెంబర్‌లో మంగ్ డావ్ పతనం తర్వాత అరాకన్ ఆర్మీ నాఫ్ నది దాటి బంగ్లాదేశ్ భూభాగంలో ప్రవేశించి తిరిగి రఖైన్ స్టేట్‌లోని తన స్థావరాలకు తిరిగి రావడం విశేషం.మయన్మార్‌లో తిరుగుబాటు గ్రూప్‌లు విజృంభించడంతో చైనా ఆ దేశం వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ప్రారంభించింది. మయన్మార్‌లో చైనా ప్రైవేట్ ఆర్మీ ఆపరేషన్లను ప్రారంభించేందుకు అనుమతించాలని జుంటాను చైనా కోరింది. మయన్మార్ జుంటా ఇప్పటికీ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తోంది. నాలుగు ఏళ్లుగా మయన్మార్ తిరుగుబాటు ముఠాలను ప్రతిఘటిస్తూ మయన్మార్, చైనా సరిహద్దుల్లోని కీలక ప్రదేశాలు, వ్యాపార లావాదేవీలు జరిగే ప్రాంతాలతో సహా దేశంలో సగం ప్రాంతంపై తన అదుపులో నిలుపుకోగలిగింది. కానీ గత 12 నెలలుగా జుంటా సైన్యం పలు తిరుగుబాటు దళాల చేతిలో ఓటమి పాలు కావడం చాలా ప్రాంతాలు కోల్పోవడం చైనాకు ఆందోళన కల్గిస్తోంది.

సత్యమేవ జయతే



# విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతుగా దాసరి ఉష




**సత్యమేవ జయతే – పెద్దపల్లి** ఈ రోజు పెద్దపల్లి పట్టణం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసి , జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి విద్యుత్ సూపర్ ఇండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థలో ఆర్టిజన్ ను వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్న పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు ఉష గారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ఆర్టీజన్స్ నీ వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఒకే సంస్థలో ఆర్టిజన్లను ఒక్కరకంగా ఉద్యోగస్తులకు ఒక్క రకంగా చేస్తున్నారంటూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆర్టీజన్లో యొక్క విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని కోరుతూ ఇది నిన్న మొన్నటి సమస్య కాదు గత 18 సంవత్సరాలుగా ఆర్టిజన్స్ గా వ్యవహరిస్తున్న వారికి రేగులరైజ్ చేయక పోయేసరికి వారికి సమాన గౌరవం కూడదక్కడం లేదన్నారు రెగ్యులర్ ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందుతున్నాయి వారు మరణిస్తే వారి పిల్లలకు చదువుకు తగిన ఉద్యోగాన్ని ఇవ్వడం జరుగుతుంది అదే ఆర్టిజన్లకు సమానమైన పని చేస్తున్నారు గాని వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందడం లేదు కనీసం రిటైర్మెంట్ అయినప్పుడు కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ లభించడం లేదు వీళ్ళందరికీ తగినటువంటి బెనిఫిట్స్ రావాలని రెగ్యులరైజ్ వెంటనే చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ

గతంలో కేసీఆర్ గారి పాలనలో హారతి జనులందరికి రెగ్యులర్ చేస్తామని తెలియజేయడం జరిగింది ఆర్టిజన్లందరూ వారి జేబులో నుండి డబ్బులు పెట్టుకొని చిన్న మధ్య తరగతి కుటుంబంలో నుండి అర్చన అన్నలు అందరూ హైకోర్టుకు వెళ్లి రెగ్యులరైజ్ చేయాలని పోరాటం చేశారు

వారికి హైకోర్టు కూడా వీరందరికీ తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని తీర్పును కూడా ఇవ్వడం జరిగింది

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కచ్చితంగా ఆర్టిజన్ల అందరికీ రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు కానీ ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చినంక వీరి సమస్య పట్టించుకోకుండా ఉంటున్నారు

కాంగ్రెస్ ప్రతి ఇంటికి 24 గంటల కరెంటును ఇవ్వలేకపోతున్నారు

మీకు 24 గంటలు కరెంటు ఇవ్వడం చేత కాదని అర్థమై మేము దాన్ని వదిలి పెట్టాము

కనీసం వేతనమైన ఇవ్వండి అంటూ డిమాండ్ చేస్తూ ఆర్టిజన్స్ అన్నలందరికి రెగ్యులరైజ్ చేసేంతవరకు వారికి టిఆర్ఎస్ తరఫున అండగా ఉంటామని చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద కాల్వల మాజీ వార్డ్ మెంబర్ చింతల సంతోష్ యండి సొహెల్,చిట్టవేని వినీత్ , దాసరి సతీష్, శ్రీను, ఆముదల అరుణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏడవ తరగతి విద్యార్థి ఆకస్మాత్తు మృతి



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణం ఇందిరా కాలనీ లో నివసిస్తున్నటువంటి జయమ్మ కుమారుడు కొండవీటి నితిన్, అకస్మాత్తుగా మృతితొ నారాయణఖేడ్ పట్టణం ఇందిర కాలనిలో విషాదఛాయలు అలుముకున్నాయి ఆర్థనాథాలతో మునిగిపోయిన కుటుంబ సభ్యులు,అప్పుడే నిండు నూరేళ్లు నిండిపోయాయి అని తల్లి అన్న తమ్ముళ్లు అక్క చెల్లెలు సోకసముద్రంలో మునిగిపోయారు. నితిన్ ఆటలో గాని చదువులో గాని ఎంతో చురుకుగా ఉండేవాడని వారు చెబుతున్నారు. నారాయణఖేడ్ బోధి స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న నితిన్ ఇప్పటివరకు ఎలాంటి జబ్బు కానీ ఎలాంటి ఇబ్బంది కానీ పడలేదు ఈరోజు ఉదయం 8 గంటలకు టీ బ్రెడ్ తాగి తర్వాత కొద్దిసేపు బాగానే ఉండి శ్వాస ఆడటం లేదని బాధపడుతూ ఉంటే కుటుంబ సభ్యులు అప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి, నితిన్ ప్రాణాలు కోల్పోయాడు. తల్లి,జయమ్మ, ఐదు మంది పిల్లలు, తండ్రి చిన్నప్పుడే పోయాడు, కూలినాలు చేసి పిల్లల్ని పోషించుకుని ఇప్పటివరకు చదివిస్తూ పిల్లలు చూస్తూ జీవనం గడిపిస్తుంది, ఒకసారి గా, కుమారుడు నితిన్ లేడు అనేసరికి తల్లి కుప్పకూలి పడిపోయింది. జయమ్మకు ఐదు మంది సంతానం, పెద్ద కూతురు ప్రియాంక, సాయి కిరణ్, నందీప్, ఇందు, నితిన్, పిల్లలు చూస్తూ కూలినాలు చేస్తూ పిల్లలు పోషించుకుంటూ నారాయణఖేడ్ పట్టణంలో ఇందిరా కాలనీలో ఒక రేకుల షెడ్డులో జీవనం సాగిస్తున్న జయమ్మకు నితిన్ లేడు అనేసరికి ఆమె తట్టుకోలేకపోయింది. చిన్న వయసులో అప్పుడే నూరేళ్లు నిండిపోయాయ అని కుటుంబ సభ్యులు కాలనీవాసులు కన్నీరు మునీరు అయ్యారు. వీరు ఉండడానికి గూడు లేదు, పండించుకోవడానికి పొలాలు లేవు, ఇలాంటి వారిని గుర్తించి నాయకులు ప్రభుత్వాల నుండి సాయం అందించి వీరిని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**సత్యమేవ జయతే – పెద్దపల్లి** పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని చెపుతూ ఉష తరుపున తమ వంతు సహాయంగా 3000 రూ, ఇచ్చి సభ్యులకు సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శిపెల్లి కొమురయ్య , ప్రణీత్, నెరువాట్ల శ్యామల , అముదల అరుణ , బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి.

## -రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు






**పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**ప్రజలు ఆందోళన చెందవద్దుదరఖాస్తులు**

**సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు,**

**తప్పుడు వార్తలు నమ్మవద్దు**

**గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే**

**గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్**

**సత్యమేవ జయతే– మెదక్** పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు.

ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తు ను విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి ఉత్తం తెలిపారు.

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రామసభలు వార్డు సభలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని 163 గ్రామసభ నిర్వహించగా, 20 వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ద్వారా పొందుపరిచిన ఆదేశాలను పాటిస్తూ రాబోవు రెండు రోజుల్లో గ్రామ సభలు కూడా సమర్థ నిర్వహణకు సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేస్తామన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, ఈడియం సందీప్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు



**సత్యమేవ జయతే– సికింద్రాబాద్** తెలంగాణ రాజకీయాల్లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న ఆయన గుండెపోటు బారిన పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గుండెనొప్పి అంటూ కుప్పకూలిన వెంటనే హుటాహుటిన డెహ్రాడూన్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. పద్మారావును పరీక్షించిన వైద్యులు స్టంట్ వేశారు. ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పడంతో కుటుంబసభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. ఇదిలా ఉండగా.. పద్మారావుకు గుండెపోటు వచ్చిందన్న విషయం తెలియడంతో గ్రేటర్ బీఆర్ఎస్(%+తీమఫ్వతీ దీ=ా%) శ్రేణులు కంగారు పడ్డారు. ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు. 'పద్మన్న' త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి క్యాంప్ ఆఫీస్ కూల్చివేత..

## కారణం తెలిస్తే షాకవ్వాల్సిందే!



సత్యమేవ జయతే– హైదరాబాద్ మంత్రి పదవి ఆశిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకరు. తనకు హోంమంత్రి పదవి కావాలని బహిరంగంగానే పలుమార్లు తన మనసులోని మాట బయపెట్టారు. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఒకే కుటుంబంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వొద్దంటూ సొంత నేతలే అడ్డుపడుతున్నారు. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తనకు మంత్రి పదవి ఆలస్యమవడానికి వాస్తు దోషమే కారణమని భావించినట్లు తెలుస్తోంది. సోమవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయాన్ని కూల్చివేశారు. ఆ వెంటనే కొత్త కార్యాలయ నిర్మాణానికి పనులు కూడా ప్రారంభించారు.

ఇదిలా ఉండగా.. ఉమ్మడి నల్లగొండ నుంచి మంత్రి పదవి ఆశిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌లు కూడా ఆశిస్తున్నారు. ఎవరికి వారు కేబినెట్‌లో తమ సామాజికవర్గానికి అన్యాయం జరిగిందని.. తమను కేబినెట్‌లోకి తీసుకొని న్యాయం చేయాలని అధిష్టానం వద్ద వాపోతున్నారు. ఇప్పటికే వ్యక్తిగతంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను కలిసి పైరవీలు కూడా చేస్తున్నారు. స్థానిక ఎన్నికలకు ముందే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. మరి కేబినెట్‌లో చోటు దక్కించుకునే అదృష్టవంతుడు ఎవరో తెలియాలంటే అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

# దేవరం పల్లి గ్రామంలో గ్రామసభ

## -హాజరైన మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



సత్యమేవ జయతే– మోమిన్ పేట్ వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండలం దేవరాపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన సంక్షేమ పథకాలకు అర్హులు ఎంపిక కోసం ఈ గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. ఎంపీ ఓ , పంచాయతీ కార్యదర్శి, తాజా మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.




పెట్టుబడులను ఆకర్షించడానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో అత్యంత కీలకమైన సమావేశాలకు సర్వసన్నద్ధమైంది.

సప్లయ్ చైన్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్నొవేషన్ రంగాల్లో ప్రఖ్యాత కంపెనీ ఎజిలిటీ (%యాస్త్రఱశ్రీఱ్‌ఎ ాశీస్త్రఱర్‌ఱఎం%) వైఎస్ చైర్మన్ తారెక్ సుల్తాన్ గారితో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు భేటీ అయ్యారు.

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలను మంత్రి శ్రీధర్ బాబు గారు ఈ సమావేశంలో వివరించారు.

# వివాదంలో సింగర్ మధుప్రియ.. అసలు కారణమిదే



**సత్యమేవజయతే – జయశంకర్ భూపల్లి** జయశంకర్ భూపల్లి : కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ గర్భగుడిలో గాయని మధుప్రియ పాట షూటింగ్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై భక్తులు మండిపడుతున్నారు. అయితే ఈ విషయంపై ఆలయ అధికారులు స్పందించాల్సి ఉంది.ఏపీలోని శ్రీకాళహస్తి కాలభైరవ స్వామి ఆలయంలో రెండేళ్ల క్రితం ప్రైవేట్ ఆల్బమ్‌కు చెందిన ఓ పాటను చిత్రీకరించి ప్రముఖ సింగర్ మంగ్లీ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో సింగర్ మధుప్రియ కూడా అలాంటి వివాదంలోనే చిక్కుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో మధుప్రియపై ఓ ప్రైవేట్ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ విషయంపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాళేశ్వర ఆలయంలో ఏ మాత్రం ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతించరు.. అలాంటిది మధుప్రియ బృందం ఏకంగా గర్భగుడిలోకి ఎలా వెళ్లారనే ప్రశ్నలు ఇప్పుడు తొలుస్తున్నాయి. గర్భగుడిలోకి వెళ్లి ఎలా చిత్రీకరించారని భక్తులు ఆలయ సిబ్బందిని నిలదీస్తున్నారు. తమ మనోభావాలను మధుప్రియ, ఆలయ అధికారులు దెబ్బతీశారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధుప్రియ టీం రాష్ట్ర దేవాదాయ శాఖ అనుమతితోనే ఆలయంలో చిత్రీకరించారా? లేదా స్థానికంగా ఉండే గుడి సిబ్బందిని ఒప్పించి పాట తీసుకున్నారా..? అనే ప్రశ్నలు ఇప్పుడు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి.అధికారులు ఏమన్నారంటే..కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో అపచారంపై అధికారులు స్పందించారు. దేవాదాయ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రకటన ద్వారా ఆలయ ఈవో వివరణ ఇచ్చారు. గాయని మధుప్రియ పాట షూటింగ్ చేసుకునేందుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని వివరణ ఇచ్చారు. విధుల్లో ఉన్న పూజారికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. కాళేశ్వరం గర్భగుడిలో గాయని మధుప్రియ పాట చిత్రీకరించిన విషయం తెలిసిందే. ఏబీఎన్‌లో కథనం ప్రసారంపై అధికారులు స్పందించారు.

## వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపింది బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**
నారాయణఖేడ్ మండలం అబ్బేంద గ్రామంలో ఓ కార్యక్రమానికి వెళ్లిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గ్రామానికి చెందిన ఆయన వీరాభిమాని వికలాంగుడు అయినటువంటి ఎర్రోళ్ల ప్రశాంత్ గారు ఆత్మీయంగా కలిసి వారి బాధలను మాజీ ఎమ్మెల్యేకి వివరించారు
ప్రశాంత్ గారు మాట్లాడుతూ
సార్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సార్ గతంలో మాకు వికలాంగుల పింఛన్ 500 ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దానిని 4016 కు పెంచిన ఘనత మీకే దక్కింది అని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 4016 వేల రూపాయలు ఉన్న పింఛన్ ని 6000 వేల రూపాయలకు పెంచుతామని చెప్పి ఎన్నికలు జరిగి సంవత్సరం దాటిపోతున్న ఇప్పటివరకు 6000 వేల రూపాయలు కాదు కదా మాకు వచ్చే 4016 రూపాయల కూడా రెండు నెలలు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.
గత ప్రభుత్వంలో మీరు ఎమ్మెల్యే ఉన్నప్పుడు మాకు రవాణా సౌకర్యం కొరకు ఉచితంగా ఎలక్ట్రికల్ సైకిళ్లను పంపిణీ చేశారు అని వాటిద్వారా మాకు రవాణా సౌకర్యం మెరుగుపరిచి మా బాధలను తీర్చాలని తెలిపారు.
రేపు వచ్చే ఎన్నికల్లో మా వికలాంగులంతా ఈ మాట తప్పిన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామని మరల కేసీఆర్ ని మిమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భూపాల్ రెడ్డికి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుదర్శన్, ఉప సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీలు మల్లన్న సాగర్, సంజీవ్ నాయకులు మల్లారెడ్డి, యేసు, నర్సింలు, నాంగి యేసు,సునీల్,మధు, లక్ష్మయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

## తెలుగు రాష్టాలకు కోల్డ్ అలర్ట్..జాగ్రత్తగా ఉండాలన్న ఐఎండీ..

**సత్యమేవ జయతే– వెదర్ రిపోర్ట్**
తెలుగు రాష్ట్రాలకు కోల్డ్ అలర్ట్ ఇచ్చారు వాతావరణ శాఖ అధికారులు. నేడు, రేపు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. శ్రీలంక కింద ఒక అల్పపీడనం ఏర్పడుతుండటంతో తమిళనాడుకు బలమైన గాలులు వీస్తున్నాయి.
దీంతో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, లక్షద్వీప్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఏపీ, తెలంగాణకు మాత్రం వర్ష సూచన లేనప్పటికీ చలి విపరీతంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని..వీలైనంత వరకు రాత్రిళ్లు ఇళ్ల నుంచి బయటకు రావద్దంటూ సూచించారు. శాటిలైట్ అంచనాల ప్రకారం నేడు తెలుగు రాష్ట్రాల్లోమేఘాలు చాలా తక్కువగా ఉంటాయి. రోజంతా పొడి వాతావరణం ఉంటుంది. కానీ తెలుగు రాష్ట్రాల్లో చలి విపరీతంగా పెరుగుతుంది. ఏపీ కంటే తెలంగాణలో చలి మరింత ఎక్కువగా ఉంటుంది. గాలివేగం బంగాళాఖాతంలో గంటకు 30కిలోమీటర్లుగా ఉంటుంది. ఏపీలో ఇది గంటకు 14కిలోమీటర్లుగా ఉంటుంది. తెలంగాణలో గంటకు 11కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం గాలులన్నీ శ్రీలంకవైపే వీస్తున్నాయి. అక్కడ అల్పపీడనం పెద్దగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.



ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా పెరుగుతున్నాయి. నేడు తెలంగాణలో పగటివేళ 30 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. ఏపీలో 31 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. రాత్రివేళ తెలంగాణలో 17 డిగ్రీలు, ఏపీలో 19 డిగ్రీల సెల్సియస్ ఉంటుందని ఐఎండీ తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏజెన్సీ, అడవి ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంటుంది. పగటివేళ కంటే రాత్రివేళ తేమ బాగా పెరుగుతుందని..రాత్రిళ్లు చలి నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ తెలిపింది. పిల్లలు, ముసలివారు, ఆస్తమా బాధితులు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే పథకాలు

## నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్** గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ,కార్యకర్తలు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు ఇస్తాం
జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ గారు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లిస్ట్ రెడీ చేసి స్థానిక ఎమ్మెల్యే గారికి ఇస్తే ఎమ్మెల్యే ఎంపిక చేసిన లిస్ట్ మాత్రమే ఫైనల్ చేయాలి అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అని తెలిపారు
గ్రామ సభ లిస్ట్ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇచ్చిన లిస్ట్ మాత్రమే బయట పెట్టాలి అని జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,డిపివో గారికి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఏదైనా గ్రామంలో తమ కార్యకర్తలు చెప్పినట్టు వినకుండా అధికారులు లబ్ధిదారుల లిస్ట్ బయట పెడితే అ గ్రామంలో ఎవ్వరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు రాకుండా చేస్తా అని బహిరంగ హెచ్చరిక చేసిన ఎమ్మెల్యే .

### రైతు మహాధర్నాఫ్లెక్సీల తొలగింపు..

### బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి



సత్యమేవ జయతే నల్లగోండనల్లగొండ : రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధికారం అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు తెగబడుతున్నారు. తాజాగా నల్లగొండలో కేటీఆర్ రైతు మహాధర్నా ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. నేటి రైతు ధర్నాకు పోలీసులు అనుమతించలేదు. అయితే అప్పటికే నల్లగొడ పట్టణంలో ధర్నాకు సంభందించి ఫెక్సీని బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కాగా, అర్ధరాత్రి వాటిని తొలగింస్తుండగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించారు. అయినప్పటికి అధికారులు ఫ్లెక్సీని తొలగించారు. కాంగ్రెస్ చెత్త రాజకీయాన్ని ప్రశ్నించేందుకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేరుకున్నారు. అయినప్పటికి మున్సిపల్ కమిషనర్ స్పందించలేదు. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తుండటంతో కమిషనర్ ఛాంబర్ లోనే పార్టీ కౌన్సిలర్లు, నేతల్తో కలిసి భూపాల్ రెడ్డి బైఠాయించారు.
కాగా, మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళనలో హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. బీఆర్ఎస్ నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పూల కుండీలు విసురుతూ దాడికి యత్నించారు.
కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై పోలీసులు చూస్తూ ఉండి పోయారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మాజీ ఎమ్మెల్యే కంచర్లతో సహా బీఆర్ఎస్ నేతలను బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసులతో తీవ్ర తోపులాటలో భూపాల్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలు మున్సిపాలిటీ కార్యాలయంలోనే ఉండటం గమనార్హం.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు సిర్గాపూర్ మండల పరిధిలోని పోచపూర్ గ్రామ నివాసి బేగారి శంకర్ కు సిఎంఆర్ఎఫ్ 15000 రూపాయల చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మోహన్ రెడ్డి,శంకర్, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్ల నాణ్యతను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్....



నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో సీసీ రోడ్ల పనులను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సిసి రోడ్ల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ తో మాట్లాడతూ పనులను నాణ్యతగా నిర్మించాలని సూచించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ పండరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప, అశోక్ , తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలనో భాగంగా ఔదత్ పూర్ లో గ్రామసభ









సత్యమేవజయతేబినాగల్ గిద్దనాగల్ గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ విజయవంతం అయినది.ఈ గ్రామసభకు ప్రవీణ్ చారి ఏవో స్పెషల్ ఆఫీసర్ ,ఎస్ఐ బి సాయిలు, ఏ ఈ ఓ మైపాల్ ఔదాత్ పూర్ పంచాయతీ కార్యదర్శ బల్వంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అర్హులు అయిన వారికి చెందాలని తెలియ చేసినారు.
రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు గురించి ప్రజలకు వివరించారు, రైతుభరొస,గ్రామ నాయకులు అంబేద్కర్ పూజ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి,సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, యువ నాయకులు సంతోష్ అంబాజీ ,అజయ్ పటేల్ , హనుమంత్ మాజీ సర్పంచ్ మారుతి వాడేకర్ రాజు మచ్చేందర్, పండరి,శాంతప్ప, క్షేత్ర సాయకుడు శిరోమణి, జీతప్ప,లచ్చురాం,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలనో భాగంగా ఔదత్ పూర్ లో గ్రామసభ



**సత్యమేవజయతే నాగల్ గిద్ద**నాగల్ గిద్ధ మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ విజయవంతం అయినది.ఈ గ్రామసభకు ప్రవీణ్ చారి ఏవో స్పెషల్ ఆఫీసర్ ,ఎస్ఐ బి సాయిలు, ఏ ఈ ఓ మైపాల్ ఔదాత్ పూర్ పంచాయతీ కార్యదర్శ బల్వంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అర్హులు అయిన వారికి చెందాలని తెలియ చేసినారు.
రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు గురించి ప్రజలకు వివరించారు, రైతుభరొస,గ్రామ నాయకులు అంబేద్కర్ పూజ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి,సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, యువ నాయకులు సంతోష్ అంబాజీ ,అజయ్ పటేల్ , హనుమంత్ మాజీ సర్పంచ్ మారుతి వాడేకర్ రాజు మచ్చేందర్, పండరి,శాంతప్ప, క్షేత్ర సాయకుడు శిరోమణి, జీతప్ప,లచ్చురాం,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు

# కుబేరుల బొజ్జలు నిండుతున్నాయ్




### ట్రిలియనీర్లుగా మారుతున్న బిలియనీర్లు
### సంపదే కాదు%ॐ% పెత్తనమూ పెరుగుతోంది
### దిగజారుతున్న పేదల బతుకులు
### ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడి

**సత్యమేవ జయతే – న్యూఢిల్లీ** ప్రపంచంలో కోటీశ్వరుల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతోంది. 2023తో పోలిస్తే గత సంవత్సరం వారి సంపద రెండు ట్రిలియన్ డాలర్లు పెరిగి పదిహేను ట్రిలియన్ డాలర్లకు చేరింది. అంటే 2023లో కంటే 2024లో వారి సంపద మూడు రెట్లు పెరిగిందన్న మాట. ప్రపంచంలోని కుబేరులందరూ సోమవారం కొలరాడోలోని స్కై రిసార్ట్ పట్టణంలో వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రపంచ కుబేరులపై ఓ ఆసక్తికరమైన అధ్యయనం వెలుగు చూసింది. ప్రతి ఏటా ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం) వార్షిక సమావేశం ప్రారంభమయ్యే రోజు ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ అసమానతలపై ఓ నివేదిక విడుదల చేస్తుంది. 1990 నుండి పేదల సంఖ్యలో ఎలాంటి మార్పు రానప్పటికీ కోటీశ్వరుల సంపద మాత్రం అమాంతం పెరిగిపోతోందని ఈ నివేదిక తెలిపింది. గత సంవత్సరం ఆసియాలో కుబేరుల సంపద ఏకంగా 299 బిలియన్ డాలర్లు పెరిగిందని, రాబోయే దశాబ్ద కాలంలో కనీసం ఐదుగురు ట్రిలియనీర్లు ఉంటారని ఆక్స్‌ఫామ్ చెబుతోంది.

పెరుగుతున్న కోటీశ్వరుల జాబితా

ప్రపంచ కోటీశ్వరుల జాబితాలో గత సంవత్సరం 204 మంది చేరారు. అంటే ప్రతి వారానికి సగటున సుమారు నలుగురు వ్యక్తులు కుబేరులు అవుతున్నారన్న మాట. గత సంవత్సరం ఒక్క ఆసియాలోనే కోటీశ్వరుల జాబితాలో కొత్తగా 41 మంది చేరారు. ఉత్తర అమెరికా, యూరప్‌లోని సంపన్న, శక్తివంతమైన దేశాలలో నివసిస్తున్న ఒక శాతం కుబేరులు 2023వ సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థల ద్వారా యూరప్, ఉత్తర అమెరికా వెలుపల ఉన్న ప్రాంతాల నుండి గంటకు 30 మిలియన్ డాలర్లు కొల్లగొట్టారని ఆక్స్‌ఫామ్ తన నివేదికలో తెలియజేసింది. కోటీశ్వరుల సంపదలో 60 శాతం వారసత్వం, గుత్తాధిపత్యం, క్రోనీ సంబంధాల నుండి పొందినదేనని 'టేకర్స్%ॐ% నాట్ మేకర్స్' పేరిట విడుదల చేసిన నివేదికలో ఆక్స్‌ఫామ్ ఎత్తిచూపింది. అత్యంత సంపన్నులైన వారి ఆర్జనలో ఎక్కువభాగం గౌరవప్రదంగా పొందిందేమీ కాదని అంటూ అసమానతలను తగ్గించేందుకు, అధిక సంపదకు స్వస్తి పలికేందుకు, కొత్తగా పుట్టుకొచ్చిన దొరతనాన్ని అంతం చేసేందుకు వీలుగా ప్రపంచంలోని కుబేరులపై ఆయా దేశాల ప్రభుత్వాలు పన్నులు విధించాలని హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పెత్తనమూ పెరుగుతోంది

గత ఏడాది కుబేరుల సంపద రోజుకు సగటున 5.7 బిలియన్ డాలర్ల చొప్పున పెరిగింది. 2023లో బిలియనీర్ల సంఖ్య 2,565 నుండి 2,769కి పెరిగింది. ప్రపంచంలో అత్యంత సంపన్నులైన పది మంది సంపద రోజుకు సగటున వంద మిలియన్ డాలర్ల చొప్పున పెరిగింది. ఒకవేళ వారు రాత్రికి రాత్రే తమ సంపదలో 99 శాతాన్ని కోల్పోయినప్పటికీ వారు కోటీశ్వరులుగానే మిగులుతారని ఆక్స్‌ఫామ్ తేల్చి చెప్పింది. నేడు అసమానతలు గరిష్ట స్థాయికి చేరడం వెనుక అక్రమ సంపద, వలసవాదం శక్తివంతంగా పనిచేస్తున్నాయి. కోటీశ్వరుల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరగడానికి కూడా ఇవే కారణం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొందరి చేతిలో బందీగా ఉండిపోయింది. బిలియనీర్లకు అడ్డుకట్ట వేయడంలో జరుగుతున్న వైఫల్యం కారణంగా ట్రిలియనీర్లు పుట్టుకొస్తున్నారు. కోటీశ్వరుల సంపద మాత్రమే పెరగడం లేదు%ॐ% దానితో పాటు వారి పెత్తనం కూడా పెరుగుతోందని ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితాబ్ బెహర్ చెప్పారు.

'కుబేరుడైన దేశాధ్యక్షుడు. ఆయనను తీసుకొచ్చి మద్దతు ఇచ్చిన ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తి ఎలాన్ మస్క్%ॐ% ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థను నడపబోతున్నారు. మేము ఈ నివేదికను ఒక మేలుకొలుపుగా అందిస్తున్నాము. కొద్దిమంది చేతిలో ఉన్న అంతులేని సంపద కారణంగా ప్రపంచంలోని సామాన్య ప్రజలు నలిగిపోతున్నారు' అని అమితాబ్ బెహర్ తెలిపారు.

వారసత్వంగా వచ్చిందే

ఆక్స్‌ఫామ్ అంచనా ప్రకారం కోటీశ్వరుల సంపదలో 36 శాతం వారసత్వంగా వచ్చి పడిందే. 30 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి కోటీశ్వరుడికీ సంపద వారసత్వంగానే సంక్రమించిందని ఫోర్బ్స్ పరిశోధన తేల్చింది. ఇవాళ కోటీశ్వరులుగా ఉన్న వెయ్యి మంది రాబోయే రెండు మూడు దశాబ్దాలలో 5.2 ట్రిలియన్ డాలర్ల సంపదను తమ వారసులకు అప్పగిస్తారని యుబిఎస్ అనే అంతర్జాతీయ సంస్థ అంచనా. యూరప్‌లోని అత్యంత సంపన్నులు పేద దేశాలను దోచుకోవడం, చారిత్రక వలసవాదం కారణంగా కుబేరులయ్యారని ఆక్స్‌ఫామ్ తెలిపింది.

ధనిక దేశాల ఆధిపత్యం

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి ధనిక దేశాలు 69 శాతం ప్రపంచ సంపద పైన, 77 శాతం కోటీశ్వరుల సంపద పైన పెత్తనం చెలాయిస్తున్నాయి. ప్రపంచ కుబేరుల్లో 68 శాతం సంపన్న దేశాలలో నివసిస్తున్న వారే. అయితే ప్రపంచ జనాభాలో వారి సంఖ్య కేవలం 21 శాతమే. విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం ప్రతి దేశంలోనూ డబ్బు అవసరమవుతుంది. కానీ ఆ సొమ్ము సంపన్నుల బ్యాంక్ ఖాతాలకు చేరుతోంది. ఇది ఆర్థిక వ్యవస్థకే కాకుండా మానవ జాతికి కూడా నష్టదాయకమేనని బెహర్ తెలిపారు. రోజుకు కేవలం 6.85 డాలర్లతో జీవిస్తున్న వారి సంఖ్యలో 1990 నుండి పెద్దగా మార్పేమీ రాలేదని ప్రపంచబ్యాంక్ చెబుతోంది. అయితే కోవిడ్ సమయంలో%ॐ% అంటే 2021లో కూడా కోటీశ్వరుల సంపద 5.8 ట్రిలియన్ డాలర్ల మేర పెరిగింది.

## డబ్బు కోసం టెకీ అత్యాశ..
## డ్రగ్స్ పెడ్లర్ అవుదామని స్కెచ్ వేశాడు! కట్‌చేస్తే..

**సత్యమేవ జయతే – హైదరాబాద్** మంచి జీతంతో పేరు గాంచిన సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కొలువు చేస్తున్న అతగాడి బుర్రలో ఓ చెత్త ఐడియా వచ్చింది. అప్పటికే డ్రగ్స్ బానిసై వచ్చిన జీతం వచ్చినట్లు ఖాళీ అవుతుంటే అడ్డదారిలో వేగంగా డబ్బు సంపాదించాలనే దురాశ పుట్టింది అతడిలో. అంతే కారెక్కి నేరుగా పూణె వెళ్లి రూ.21 లక్షల విలువైన డ్రగ్స్ తో హుషారుగా వస్తుండగా రోడ్డుపై ఊహించని షాక్ తగిలింది.. సాఫ్ట్ వేర్ ఉద్యోగుల లైఫ్ చాలా బాగుంటుంది. వాళ్ళకు వచ్చే జీతం కూడా లక్షల్లో ఉంటుంది. వారి లైఫ్‌స్టైల్ కూడా కొంత వింతగానే ఉంటుంది. దీనిని సరైన మార్గంలో పెట్టుకుంటేనే లైఫ్ అంతకన్నీ హ్యాపీగా ఉంటుంది. కానీ సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న ఓ వ్యక్తి మాత్రం వక్రబుద్ధితో ఆలోచనలు చేసాడు. తనకు వస్తున్న జీతం సరిపోవడం లేదని కొత్త దందా మొదలు పెట్టాడు. చివరికి కటకటల పాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డ్రగ్స్ వ్యాపారం చేస్తూ పోలీసులకు చిక్కాడు. జమ్ముకాశ్మీర్‌కు చెందిన హర్జత్ సింగ్ అనే వ్యక్తి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే ఇతడు డ్రగ్స్ కి అలవాటు పడ్డాడు. హర్జత్ సీంగ్ నిత్యం డ్రగ్స్ తీసుకోవడం వలన, అతనికి వస్తున్న జీతం తానుకొనే డ్రగ్స్ కి సరిపోవడం లేదనీ డబ్బు కోసం అడ్డదారులు తొక్కడం ప్రారంభించాడు. దీంతో ఎలాగైనా డబ్బులు ఎక్కువగా సంపాదించాలని కొత్త ప్లాన్ వేసాడు. తాను వినియోగిస్తున్న డ్రగ్స్‌ను.. మరి కొంతమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా వాడుతున్నారు. దీంతో వారికి తానే డ్రగ్స్ సరఫరా చేయాలని, డ్రగ్స్ వ్యాపారిగా మారాలని ఫిక్స్ అయ్యాడు.



ఇలా డ్రగ్స్ వ్యాపారిగా మారి కొంత మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు డ్రగ్స్ సరఫరా చేయడం మొదలు పెట్టాడు. దానికొసం మహారాష్ట్రలోని పూణేకి వెళ్లి, డ్రగ్స్ తేవడం మొదలుపెట్టాడు. ఇందులో భాగంగా నిన్న హైదరాబాద్ నుంచి పూణేకి కారులో వెళ్లి, ఎండిఎంఎ కిస్టల్స్ డ్రగ్స్‌ను హైదరాబాద్ తీసుకువస్తున్న క్రమంలో హర్జత్ సింగ్ పోలీసులకు పట్టుబడ్డాడు. పూణే నుంచి 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్స్ డ్రగ్స్‌ను తీసుకొని హైదరాబాద్ వస్తుండగా సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ ఫ్లైఓవర్ వద్ద డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు హర్జత్ సింగ్‌ను పట్టుకున్నరు. సోదాల్లో పట్టుబడిన డ్రగ్స్, వాహనం విలువ రూ.21.06 లక్షల వరకు ఉంటాయి. కటకటాల పాలైన హర్జిత్ సింగ్ ఆత్యాశకు పోయి.. జీవితాన్ని నాశనం చేసుకున్నాడు.

## ప్రియురాలిని పెళ్లాడేందుకు.. హిందూ మతంలోకి మారిన ముస్లిం వ్యక్తి



సత్యమేవ జయతే – లక్నో లక్నో: పదేళ్లుగా ప్రేమించిన హిందూ మహిళను పెళ్లాడేందుకు ఒక ముస్లిం వ్యక్తి మతం మారాడు. హిందూ మతాన్ని స్వీకరించడంతోపాటు తన పేరును కూడా మార్చుకున్నాడు. హిందూ ఆచారం ప్రకారం ప్రియురాలిని పెళ్లి చేసుకున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బస్తి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నగర్ బజార్ ప్రాంతంలో నివసించే 34 ఏళ్ల సద్దాం హుస్సేన్, అదే గ్రామానికి చెందిన 30 ఏళ్ల హిందూ మహిళ పదేళ్లుగా ప్రేమలో ఉన్నారు. వేర్వేరు మతాలకు చెందినవారు కావడంతో వారిద్దరూ పెళ్లి చేసుకోలేకపోయారు. తనను పెళ్లి చేసుకోవాలని ఆ మహిళ సద్దాంను ఒత్తిడి చేసింది. అయితే ఆమెతో పెళ్లికి అతడి కుటుంబం ఒప్పుకోలేదు.కాగా, మూడు రోజుల కిందట సద్దాం హుస్సేన్, అతడి కుటుంబ సభ్యులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆ మహిళ ఫిర్యాదు చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై అత్యాచారం చేశాడని, గర్భస్రావం కోసం బలవంతం చేయడంతోపాటు చంపుతామని వారు బెదిరించినట్లు ఆరోపించింది. దీంతో సద్దాం, అతడి కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో సద్దాం హుస్సేన్ హిందూమతంలోకి మారాడు. తన పేరును శివశంకర్‌గా మార్చుకున్నాడు. జనవరి 19న ఆదివారం రాత్రి స్థానిక గుడిలో హిందూ సంప్రదాయం ప్రకారం ఆ మహిళను పెళ్లి చేసుకున్నాడు. పదేళ్లుగా ప్రేమించుకుంటున్న తాము కలిసి జీవించాలని నిర్ణయించామని, అందుకే హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నట్లు వారు చెప్పారు.

### మూడ్‌ను మార్చేసే బ్రెయిన్ చిప్.. మార్చి నుంచి మానవ ప్రయోగాలు
### - అల్ట్రాసౌండ్‌తో మెదడు నియంత్రణ
### - మానసిక సమస్యల చికిత్సకు వినియోగం



సత్యమేవ జయతే – లండన్‌లండన్ : పుర్రె లోపల ఒక చిప్‌ను అమర్చి అల్ట్రాసౌండ్ ద్వారా మెదడును నియంత్రించే అధునాతన ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. బ్రెయిన్–కంప్యూటర్–ఇంటర్ఫేస్(బీసీఐ)గా పిలిచే ఈ సాంకేతికతతో అమెరికాకు చెందిన ఫారెస్ట్ న్యూరోటెక్ అనే సంస్థ ఒక బ్రెయిన్ చిప్(ఇంప్లాంట్)ను తయారుచేసింది. ఇప్పటివరకు ఉన్న బీసీఐ ఇంప్లాంట్లను వినియోగించేందుకు ఎలక్ట్రోడ్‌లను నేరుగా మెదడులోకి పంపించాల్సి ఉంటుంది. ఈ కొత్త చిప్‌ను మాత్రం పుర్రె కింద, మెదడు బయట అమరుస్తారు. దీని ద్వారా మెదడు పనితీరును సమగ్ర 3డీ మ్యాప్‌లుగా రూపొందించవచ్చు.ఆ తర్వాత అల్ట్రాసౌండ్ తరంగాల ద్వారా మెదడులోని నిర్దిష్ట న్యూరాన్ల సమూహాన్ని శాస్త్రవేత్తలు బయటినుంచి యాంత్రికంగా ఉత్తేజపరుస్తారు. తద్వారా ఆందోళన, నిరాశ, మూర్ఛ వంటి సమస్యలను దూరం చేయవచ్చని, మూడ్‌ను మార్చేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ చిప్‌పై ఇంగ్లండ్‌కు చెందిన నేషనల్ హెల్త్ సర్వీస్(ఎన్‌హెచ్‌ఎస్) మార్చి నుంచి మనుషులపై ప్రయోగాలు జరపనుంది. ఇప్పటికే వివిధ మెదడు సర్జరీలు చేయించుకున్న వారిపై ప్రయోగాలు జరగనున్నాయి. వీరికి సర్జరీ కోసం ఇప్పటికే కొంతభాగం పుర్రె తొలగించి ఉంటుంది కాబట్టి వీరిపై ప్రయోగాలు చేయనున్నట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. మూడేండ్ల పాటు ప్రయోగాలు జరగనున్నాయి.

## సిగ్నల్ లేకున్నా కాల్స్, ఇంటర్నెట్ సేవలు



**సత్యమేవ జయతే –టెలికాం శాఖ** సిగ్నల్ కోల్పోయినా కాల్స్, ఇంటర్నెట్ సేవలను పొందేలా ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవను కేంద్ర టెలికాం శాఖ ప్రారంభించింది. దీని ద్వారా మారుమూల ప్రాంతాల్లోని, బిఎస్ఎన్ఎల్ జియో, ఎయిర్టెల్ వినియోగదారులకు కనెక్టివిటీ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఏదైనా టెలికాం నెట్వర్క్ బలహీనంగా ఉంటే, ఫోన్ ఆ సర్వీస్ ప్రొవైడర్పై మాత్రమే ఆధారపడకండా ఆటోమేటిక్గా మరో 4%+% నెట్వర్క్కు కనెక్ట్ అవుతుంది.

## నాయి బ్రాహ్మణ సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఖేడ్ ఎమ్మెల్యే



**సత్యమేవజయతి నారాయణఖేడ్**మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు నాయి బ్రాహ్మణ సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శంకరయ్య స్వామి మరియు రవికుమార్, సాయిలు, గణపతి, నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు, నరేందర్ సంజీవ్, సుభాష్ రాములు లక్ష్మణ్, అంజయ్య, రాజు, సాయిలు, రాములు, తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం



**సత్యమేవజయతి నారాయణఖేడ్** నారాయణఖేడ్ మైనార్టీ బాలుర గురుకులంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ ఎమ్మెల్యే ఖాదర్ తెలిపారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025 –2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మైనార్టీ లకు 60 సీట్లు,నాన్ మైనార్టీ లకు 20సీట్ల తో పాటు 6,7,8 తరగతులకు సంబంధించిన మైనారిటి సీట్లు అందుబాటులో ఉన్నాయి అని అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలు కొనసాగుతున్నాయని అన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతి నారాయణఖేడ్** మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు కంగ్టీ మండల పరిధిలోని తుర్కవాడగామా గ్రామ నివాసి బండప్ప సిఎంఆర్ఎఫ్ చెక్కు 60000 రూపాయలు మరియు నారాయణఖేడ్ మండల్ పరిధిలోని పిప్రి గ్రామా నివాసి పి.రాములుకు 60000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచులు యాదవ్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి,నర్సింలు సాయిలు తదితరులు పాల్గొన్నారు

### నర్సు తిట్టిందని ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళ ఆత్మహత్య

సత్యమేవ జయతే – మహబూబ్‌నగర్ వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది.

మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అడ్డుకున్న సొంత పార్టీ నాయకులు



సత్యమేవ జయతే – సంగారెడ్డి

సంగారెడ్డి : బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్‌లో చేరిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సొంత పార్టీ నేతల నుంచే ప్రతిఘటన ఎదురవుతున్నది. తాజాగా ఐడీఏ బొల్లారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని సొంత పార్టీ నాయకులు అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మహిపాల్ రెడ్డి వెళ్లారు. అయితే శిలాఫలకాలపై కొంతమంది పేర్లు లేకపోవడంతో ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బై కాట్ చేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సర్దిచెప్పటంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## గందరగోళం మధ్య కొనసాగుతున్న గ్రామ సభలు.. ఆరు గ్యారంటీలు, రేషన్ కార్డుల కోసం నిలదీతలు



సత్యమేవ జయతే – మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాలపై గ్రామ సభల్లో ఆరుగ్యారంటీల అమలుపై అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు.

మహబూబ్‌నగర్ : ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, వార్డు సభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది. సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు రాలేదని అధికారులను నిలదీశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లిలో గ్రామసభలో ఆరు గ్యారెంటీలపై అధికారులను నిలదీశారు. రెండు లక్షల రుణ మాఫీ కాలేదు.. తులం బంగారం ఇవ్వలేదు.. రైతు భరోసాకు ఇంతవరకు జాడ లేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మాదాబాద్ మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామసభలో అర్హులైన లబ్ధిదారులకు ఆత్మీయ రైతు భరోసా జాబితాలో పేర్లు రాలేదని అసలైన లబ్ధిదారులు రెవెన్యూ అడిసషనల్ కలెక్టర్ ముందు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.

అయితే జనం నోర్లు మూయించేందుకు పోలీసులు రంగంలోకి దిగి బలవంతంగా అడ్డుకుంటున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందంటూ ప్రజలు మండి పడుతున్నారు. మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటేస్తే మా బతులకును ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ నెల24 వరకు గ్రామ సభలు కొనసాగనున్నాయి.



## ప్రారంభమైన గ్రామసభలు.:

సత్యమేవ జయతే రేగోడు: రేగోడు మండలంలోని చౌదర్పల్లి ,మర్పల్లి, కొండాపురం, కొత్త వన్ పల్లి, వెంకటాపురం, పెద్ద తండా గ్రామాలలో మంగళవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ నరేష్ ,ఎంపీడీవో సీతారావమ్మ, ఎంపీఓ విట్టల్ రెడ్డి, ఏవో జావిద్, ఆయా గ్రామాల కార్యదర్శిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోరంచ అమృత్ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుదర్శన్, ఉప సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీలు మల్లన్న సాగర్, సంజీవ్ నాయకులు ఏసు, నర్సింలు, మధు, మోహన్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## సినీ ఫక్కీలో పోలీసుల ఛేజింగ్.. కారులో వెళ్తున్న దుండగుల కాల్చివేత..

సత్యమేవ జయతే – ఉత్తరప్రదేశ్ తాజాగా ఉత్తరప్రదేశ్ లోని షామ్లీ జిల్లా లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. పారిపోతున్న దుండగులను పోలీసులు ఛేజ్ చేసి కాల్చిచంపారు. పోలీసులు వెంబడిస్తుంటే దుండగులు కార్లలో పారిపోతుండటం, వారిని పోలీసులు తమ వాహనాల్లో ఛేజ్ చేయడం, ఆఖరికి దుండుగులు తప్పించుకోవడమో, లేదంటే పోలీసుల చేతిలో హతమవడమో లాంటి ఘటనలను మనం సినిమాల్లో చూస్తుంటాం. కానీ తాజాగా ఉత్తరప్రదేశ్ లోని షామ్లీ జిల్లాలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. పారిపోతున్న దుండగులను పోలీసులు ఛేజ్ చేసి కాల్చిచంపారు. వివరాల్లోకి వెళ్తే.. గ్యాంగ్‌స్టర్ ముస్తఫా కగ్గా ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నట్లు మంగళవారం ఉదయం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో మాటువేసి ఆ దుండగులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే పోలీసులను పసిగట్టిన దుండుగులు కారులో తప్పించుకునే ప్రయత్నం చేశారు. కానీ ఎస్టీఎఫ్ పోలీసులు వారిని సినీ ఫక్కీలో వెంబడించారు. షామ్లీ జిల్లాలోని ఝిన్‌ఝునా ఏరియాలో వారి వాహనాన్ని చుట్టుముట్టారు.

దుండుగులు పోలీసులపై కాల్పులకు ప్రయత్నించడంతో పోలీసులు వెంటనే అన్ని వైపుల నుంచి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో



గ్యాంగ్‌స్టర్ ముస్తఫా ముఠాకు చెందిన అర్షద్, మంజీత్, సతీష్‌తోపాటు మరో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పుల్లో ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయనకు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఎన్‌కౌంటర్ సమయంలో దుండగులు ప్రయాణించిన వాహనాన్ని కింది వీడియోలో చూడవచ్చు.

## తూతూ మంత్రంగా గ్రామసభ ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన జాబితా రైతు భరోసా ఆహార భద్రత రేషన్ కార్డ్ పూర్తి వివరాలను రైతులకు తెలియజేయని అధికారులు...




సత్యమేవ జయతే జిన్నారం

గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా రైతు భరోసా నూతన ఆహార భద్రత రేషన్ కార్డ్ వివరాలను గ్రామ సభలో వెల్లడించడానికి జిన్నారం మండలం జంగంపేట గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సభలో పూర్తి వివరాలు గ్రామస్తులకు తెలపకుండానే అధికారులు కేవలం అరగంటసేపు మాత్రమే ఉండి ఎక్కడో అక్కడ వెళ్లిపోయారు సామాన్య ప్రజలు రైతులు అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల జాబితా తెలుసుకోవడానికి ఎందరో గ్రామస్తులు వచ్చి పంచాయతీ కార్యదర్శిని అడగగా తన వద్ద ఎలాంటి పత్రాలు లేవని సంబంధిత అధికారులు వచ్చి వెళ్లిపోయారని తెలపడంతో గ్రామస్తులు నిరుత్సాహపడ్డారు అనంతరం రేషన్ కార్డ్ తదితర పత్రాల విషయంలో పంచాయతీలో పనిచేస్తున్నటువంటి సింధు శశిరేఖ అనే మహిళ అనుకోకుండా తనకు ఫిట్స్ వచ్చి నేలపై పడిపోవడంతో తలకు బలమైన గాయమై రక్తశ్రవంలో పడి ఉన్న అక్కడున్నటువంటి వైద్య సిబ్బంది సిస్టర్ ఆశ వర్కర్ చోద్యం చూస్తూ నిలబడిపోయారు కనీస వారి వద్ద హైడ్రోజన్ గాని బేట్టిడిన్ గాని కనీసం కాటన్ కానీ వారి వద్ద ఎలాంటివని ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేయగా ప్రమాదం జరిగిన తర్వాత ఆశా వర్కర్ ఇంటి వద్ద ఉన్న బెట్టిడిన్ డబ్బా కాటన్ తీసుకువచ్చి రక్తస్రావని నీటుగా శుద్ధి చేసి వెంటనే జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ సభలో తూతూ మంత్రంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరం ఇలా ఎన్నో సార్లు చోటుచేసుకున్న ఉన్నతాధికారుల ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని వెంటనే మంగళవారం చోటు చేసుకున్న ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నమని గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు రైతులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐఎం 1 టౌన్ ఆద్వర్యములో పేద ప్రజల కు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి అని వినతి పత్రం





సత్యమేవ జయతే –ఖమ్మం ఖమ్మం నగరం శివాయ గూడెం పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వేనెంబర్ 2009 లో ప్రభుత్వం ఇల్లు ఇళ్ల స్థలాల కొరకై పేద ప్రజల కి ఖమ్మం నియోజకవర్గం 2500 ఇళ్ల జాగాలను 75 చదరపు గజాల ఇళ్ల స్థలాలని కేటాయించడం జరిగింది. ఈరోజు సిపిఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నగర పాలక సీసీ కార్యాలయంలో కమిషనర్ గారి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ జాగాలకి సంబంధించి ప్రతి ఒక్క స్థలానికి ఐదు లక్షల లోన్లు కూడా ఇవ్వాలని కోరుతున్నాము. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నెంబర్ ఎంఏ జబ్బార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లోన్లు మంజూరు చేసి అక్కడ స్థానికంగా రోడ్లు డ్రైనేజీ మంచినీళ్ల సౌకర్యం కరెంటు మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలకి న్యాయం చేయగలరని మాట్లాడుతూ చెప్పారు. సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులమీరా మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడైనా దీని మీద దృష్టి సాధించి ప్రజలకి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజల్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాము లేనియెడల ప్రజా పోరాటాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి , నాగిశెట్టి యాదగిరి, కూరపాటి శ్రీను, గట్టుగిరి, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు బేగం, దాసరి నాగేశ్వరరావు, ధనాలకోట రవికుమార్, ఎస్కే కాసిం గారు తదితరులు పాల్గొన్నారు..

### కన్న కూతుర్నే కడ తెరిచిన కసాయి తండ్రి

### -వైష్ణవి మృతి కేసులో పురోగతి

### -పూర్తి విచారణ అనంతరం

### రిమాండ్ కు తరలింపు



సత్యమేవ జయతే– రాయికోడ్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం నాడు సిఐ హన్మంతు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల సంగాపూర్ గ్రామానికి చెందిన బాలిక వైష్ణవి బావిలో శవమై తెలిన విషయమై గత పదిరోజుల నుండి చేసిన దర్యాప్తులో తండ్రి మాదుగడ్డ సతీష్ అసలు నిందితుడని తెల్చారు. సతీష్ 12 సం " క్రితం అదే గ్రామానికి అనిత ను ప్రేమించి వివాహం చేయనుకున్నాడు. వారికి ఇద్దరు సంతానం, ఇంతకు ముందే అనారోగ్యం తో ఒక కూతురు చనిపోయింది, దాదాపు ఒక సంవత్సరం నుండి భార్యను అనుమానిస్తూ, వేదిస్తుండడంతో బాధలు భరించలేక అతని భార్య అనిత నవంబర్ 8నాడు ఎక్కడికో వెళ్ళిపోయింది.గత కొన్ని రోజుల నుండి కూతురు కూడా తల్లి దగ్గరికి పోతానని చాలా సార్లు బట్టలు, ఆధార్ కార్డు ను తీసుకొని తాటిపల్లి వైపు, సంగాపూర్ చౌరస్తా వైపు వెళ్లడంతో సతీష్ తెలుసుకొని మళ్ళీ వైష్ణవిని ఇంటికి తీసుకొచ్చేవాడు. ఇలా వైష్ణవి మళ్ళీ మల్లి ఇలా ఇంటినుండి వెళ్తుండడం వల్ల మరియు తన భార్య ఎవరితోనో లేచిపోయిందని అందరు నవ్వుకుంటున్నారని తెలుసుకొని తన భార్యకు సంబందించిన ఎలాంటి గుర్తులు ఊరిలో కానీ తనవద్ద కానీ ఉండకూడదని అందుకు బిడ్డను చంపుదాని నిచ్చయించుకున్నాడుఅందుకు డిసెంబర్ 9 గురువారం నాడు రాత్రి వైష్ణవి, సతీష్ ఇద్దరు మాత్రమే ఇంట్లో పడుకున్నారు, శుక్రవారం 10నాడు తెల్లవారు జామున 5గంటలకు వైష్ణవి తల్లి దగ్గరికి తీసుకెళ్తానని బట్టలు సర్దుకోమని చెప్పి ఆమెను చేయి పట్టుకొని స్మశాన వాటిక పక్కనుండి కేశిరెడ్డి వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లి మొహం కడుక్కోమని చెప్పడంతో ఆమె నీళ్లు చాలా చల్లగా ఉన్నాయని చెప్పడంతో కోపంతో చెంపమీద కొట్టి, గొంతు పిసికి బావిలోకి తోసి బట్టల బస్తా తెచ్చి అక్కడే ఒడ్డు మీద పెట్టి ఏమి ఎరగనట్టు ఇంటికి తిరిగి వచ్చాడు. వైష్ణవి కనబడక పోవడంతో నాయనమ్మ అడిగితే పొంతనలేని సమాధానం చెప్పి ఏమి తెల్వనట్టు అతను కూడా అందరితోపాటు వెతికాడు డిసెంబర్ 16నాడు ఉదయం 8:30 కు బావిలో శవం ఉందని గ్రామస్థుని ద్వారా తెలియడంతో సతీష్ మీద అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. నిన్న సతీష్ ను పట్టుకొని విచారణ చేయగా చేసిన నేరం ఒప్పుకున్నాడు. అతని వద్దనుండి ఆమెకు సంబందించిన బస్తా, బట్టలు ఫ్యామిలీ ఫోటో స్వాదినం చేసుకొని అతన్ని రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ, ట్రైనీ ఎస్ఐ లు నిఖిత్,వెస్లీ,కానిస్టేబుల్లు సంగారెడ్డి నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రేపు జిల్లాకు రానున్న మంత్రులు..

### గ్రామ సభకు హాజరుకానున్న భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం కొనసాగుతున్న అర్హుల గుర్తింపు గ్రామ సభలకు మంత్రివర్యులు జిల్లాకు విచ్చేయనున్నారు. బుధవారం జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించనున్న గ్రామసభ అలాగే బహిరంగ సభ ఇతర కార్యక్రమాలకు భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో హెలిప్యాడ్ అలాగే బహిరంగ సభ ప్రాంగణం కలి కోట సూరమ్మ ప్రాజెక్టు వద్ద పనులు, ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు.

# ఇంటర్ విద్యార్థులకు రేవంత్ సర్కార్ అదిరిపోయే శుభవార్త!



సత్యమేవ జయతే-తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇంటర్ విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. వచ్చే విద్యా ఏడాది నాటికీ పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని భావిస్తోంది.

# కృష్ణా జలాల్లో వాటాలపై కమిటీదే నిర్ణయం

**తేల్చి చెప్పిన కృష్ణానదియాజమాన్య బోర్డు**

**71 :29నిష్పత్తిలోపంచాలని తెలంగాణ**

**డిమాండ్ వీలుకానిపక్షంలో 50:50**

**నిష్పత్తిలో పంచాలనివిజ్ఞప్తి అభ్యంతరం**

**చెప్పిన ఎపి ప్రతినిధులు11 ప్రాంతాల్లో టెలీమెట్రీ**

**ఏర్పాటు చేయాలనితెలంగాణ ప్రతిపాదన**



హైదరాబాద్: నదీ జలాలవాటాలకు సంబంధించి ముగ్గురు సభ్యుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ వెల్లడించారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం సో మవారం హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగింది. తెలంగాణ నీటిపారుదల శాఖ ము ఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజినీర్లు, ఇరు రాష్ట్రాల ఉ న్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నా రు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి వాటా, బో ర్డు నిర్వహణపై ఈ భేటీలో చర్చించారు. మొత్తం 29 అంశాలతో కూడిన అంశాలపై కీలక చర్చలు జరిగాయి. రెండు తెలుగు రా ష్ట్రాల మధ్య కృష్ణానదీ నీటి వాటాల పం పిణీ, బోర్డు నిర్వహణ, బడ్జెట్, రాష్ట్రాల నుంచి నిధులు, టెలిమెట్రీ స్టేషన్ల ఏర్పాటు, బోర్డు కార్యాలయం తరలింపు, ప్రాజెక్టుల స్వాధీనం సహా ఇతర అంశాలపై ప్రధానం గా కీలక చర్చలు జరిగాయి. టెలిమెట్రిక్ స్టే షన్ల ఏర్పాటుపై ఇరు రాష్ట్రాల అభ్యంతరాల పై సమావేశంలో చర్చకు వచ్చింది. ఈ స మావేశంలో కృష్ణా నదీ జలాల మళ్లింపు మీ ద సుదీర్ఘ చర్చ జరిగింది. 66:34 వాటాలను అప్పట్లో ఒక్క సంవత్సరం కోసమే ఒప్పుకున్నారని, 71:29 వాటాలను కేటాయించాలనినేది తెలంగాణ హక్కు అని, అప్పటివరకు నదీ జలాల వాటాలను 50:50 ఇవ్వాలని తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు కోరారు. తెలంగాణ నదీ జలాల వాటా పెంచేందుకు ఛైర్మెన్ ఒప్పుకున్నట్లు వెల్లడించారు. ఔట్ బేసిన్ మళ్లింపు ఎంత మేర వెళ్తున్నాయి తెలియాలని కోరారు. అలాగే రెండు రాష్ట్రాల అభ్యంతరాలను ఈ సమావేశంలో అధికారులు చర్చించారు. ఈ మేరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సంబంధిత అంశాలను ప్రతిపాదించాయి. నాగార్జున సాగర్ డ్యాం నిర్వహణ, టెయిల్ పాండ్ లోని నాలుగు టీఎంసీల నీటి వినియోగం. శ్రీశైలం ప్లంజ్ పూల్‌కు మరమ్మత్తులు, ఆర్డీఎస్ ఆధునీకరణ, జల విద్యుత్ ఉత్పత్తి, సాగర్ ఎడమ కాలువ నష్టాలు, క్రాస్ లెవెల్స్ తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు : ప్రాజెక్టులను అనుమతుల్లేకుండా నిర్మిస్తున్నారంటూ రెండు రాష్ట్రాలు చేసిన ఫిర్యాదులు, అభ్యంతరాలపై కూడా చర్చలో మాట్లాడారు. రాయలసీమ ఎత్తిపోతల, శ్రీశైలం కుడి కాలువ, ఆర్డీఎస్ కుడి కాలువ సహా ఇతర ప్రాజెక్టులపై తెలంగాణ అధికారులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. పాలమూరు -రంగారెడ్డి, నారాయణపేట %-% కొడంగల్, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలతో పాటు కల్వకుర్తి సామర్థ్యం పెంపు సహా జల విద్యుత్ ఉత్పత్తిపై ఏపీ ప్రభుత్వం తరపున అధికారులు అభ్యంతరాలను లేవనెత్తారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు, బోర్డు సభ్య కార్యదర్శి రాయిపురే, మరో సభ్యుడు శంఖుహ ఇతర ఇంజినీర్లు పాల్గొన్నారు.

తెలంగాణకు 71 శాతం వాటా ఇవ్వాలి : నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదరి రాహుల్ బొజ్జ

కృష్ణా జలాల్లో 66:34 నిష్పత్తిపై నిరసన తెలిపామని తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ తెలిపారు. రాష్ట్రంలో కృష్ణా పరివాహక ప్రాంతం 71 శాతం ఉందని, కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం వాటా ఇవ్వాలని, 71 శాతం ఖరారు చేసే వరకు చెరి సగం వాటా ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం 66:34 నిష్పత్తి ప్రకారం కొనసాగిస్తామని బోర్డు ఛైర్మన్ తెలిపారని, పరిస్థితులను బట్టి వాటా పెంచే ప్రయత్నం చేస్తామని ఛైర్మన్ చెప్పారని వివరించారు. జలాల మళ్లింపు విషయాన్ని సమావేశంలో ప్రస్తావించామని, 11 ప్రాంతాల్లో టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరామని, టెలిమెట్రీల ఏర్పాటుపై వారంలో స్పందిస్తామని ఏపీ ఈఎన్సీ తెలిపారని రాహుల్ బొజ్జ తెలిపారు.

సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలి : తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్

నాగార్జునసాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలను ఉపసంహరించుకోవాలని కోరినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్ తెలిపారు. అలాగే సమావేశంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతుల అంశాన్ని ప్రస్తావించినట్లు వెల్లడించారు. డ్యామ్ స్లూయిజ్‌కు అవసరమైన మరమ్మతులు చేస్తామని కేఆర్ఎంబీ ఛైర్మన్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

50:50 నిష్పత్తిని అంగీకరించబోమని బోర్డుకు చెప్పాం : ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు

ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ అడిగిన 50:50 నిష్పత్తిని అంగీకరించబోమని బోర్డుకు చెప్పామని ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు వెల్లడించారు. 66:34 నిష్పత్తి ప్రకారమే కొనసాగించాలని కోరామని, అదే నిష్పత్తి కొనసాగిస్తూ రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని బోర్డు ఛైర్మన్ చెప్పారని అన్నారు. టెలిమెట్రీ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదిత వివరాలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థతో మోడల్ స్టడీస్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, మోడల్ స్టడీస్ ఫలితాలు వచ్చేవరకు వచ్చే సీజన్‌కు అవసరమయ్యే అత్యవసర మరమ్మతులు చేపడతామని వెంకటేశ్వరరావు తెలిపారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఏపీలోని విజయవాడకు తరలించాలని ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వర రావు కోరారు. హైదరాబాద్‌లో ఇస్తున్నట్లుగానే అక్కడ కూడా ఉచితంగా కార్యాలయానికి ఉచిత వసతి ఇవ్వాలని బోర్డు ఛైర్మన్ సూచించారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానున్నట్లు ఏపీ ఈఎన్‌సీ తెలిపారు.

# గిరిజన భూములు కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

సత్యమేవ జయతే- సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమల తండా, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ గుడి తండా శివారులోని 80 ఎకరాల బీలాదాకాల భూముల సర్వే నంబర్ 633,634,635, 636,637,638,639,640,641, 642, 643, 644, లలో గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి వ్యవసాయం తాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు కొంతమంది గిరిజనులకు

ప్రభుత్వం 1997లో ఫైనల్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేసింది కొంత వారికి వారసత్వంగా వచ్చిన పట్టా భూములు , పీటి భూములను సాగు చేస్తూ వారి తాత ముత్తాతల నుండి శిస్తు పన్నులను కడుతూ భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నరు

అట్టి భూములను అన్యాయంగా ఆక్రమంగా విక్రమ్ కుమార్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తమ పేరు మీద మార్చుకొని అపర్ణ,గ్రీన్ మార్క్,రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని, అట్టి భూములలో గిరిజనులకు రానివ్వకుండా గిరిజనులకు ఇబ్బంది పెట్టి భూముల జోలికొస్తే అన్యాయంగా ఆక్రమంగా రౌడీ షీటర్, 307 కేసులు నమోదు చేయించి గిరిజనులకు ఇబ్బందులు గురి చేస్తున్న అపర్ణ గ్రీన్ మవారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిలి

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతిపత్రం అందజేత

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమల తండా, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ గుడి తండా శివారులోని 80 ఎకరాల బీలాదాకాల భూముల సర్వే నంబర్ 633,634,635, 636,637,638,639,640,641, 642, 643, 644, లలో గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి వ్యవసాయం తాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు కొంతమంది గిరిజనులకు

ప్రభుత్వం 1997లో ఫైనల్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేసింది కొంత వారికి వారసత్వంగా వచ్చిన పట్టా భూములు , పీటి భూములను సాగు చేస్తూ వారి తాత ముత్తాతల నుండి శిస్తు పన్నులను కడుతూ భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నరు

అట్టి భూములను అన్యాయంగా ఆక్రమంగా విక్రమ్ కుమార్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తమ పేరు మీద మార్చుకొని అపర్ణ,గ్రీన్ మార్క్,రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని, అట్టి భూములలో గిరిజనులకు రానివ్వకుండా గిరిజనులకు ఇబ్బంది పెట్టి భూముల జోలికొస్తే అన్యాయంగా ఆక్రమంగా రౌడీ షీటర్, 307 కేసులు నమోదు చేయించి గిరిజనులకు ఇబ్బందులు గురి చేస్తున్న అపర్ణ గ్రీన్ వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిలి

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతిపత్రం అందజేత**



సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమల తండా, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ గుడి తండా శివారులోని 80 ఎకరాల బీలాదాకాల భూముల సర్వే నంబర్ 633,634,635, 636,637,638,639,640,641, 642, 643, 644, లలో గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి వ్యవసాయం తాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు కొంతమంది గిరిజనులకు

ప్రభుత్వం 1997లో ఫైనల్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేసింది కొంత వారికి వారసత్వంగా వచ్చిన పట్టా భూములు , పీటి భూములను సాగు చేస్తూ వారి తాత ముత్తాతల నుండి శిస్తు పన్నులను కడుతూ భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నరు

అట్టి భూములను అన్యాయంగా ఆక్రమంగా విక్రమ్ కుమార్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తమ పేరు మీద మార్చుకొని అపర్ణ,గ్రీన్ మార్క్,రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని, అట్టి భూములలో గిరిజనులకు రానివ్వకుండా గిరిజనులకు ఇబ్బంది పెట్టి భూముల జోలికొస్తే అన్యాయంగా ఆక్రమంగా రౌడీ షీటర్, 307 కేసులు నమోదు చేయించి గిరిజనులకు ఇబ్బందులు గురి చేస్తున్న అపర్ణ గ్రీన్ మవారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిలి

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతిపత్రం అందజేత

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమల తండా, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ గుడి తండా శివారులోని 80 ఎకరాల బీలాదాకాల భూముల సర్వే నంబర్ 633,634,635, 636,637,638,639,640,641, 642, 643, 644, లలో గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి వ్యవసాయం తాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు కొంతమంది గిరిజనులకు

ప్రభుత్వం 1997లో ఫైనల్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేసింది కొంత వారికి వారసత్వంగా వచ్చిన పట్టా భూములు , పీటి భూములను సాగు చేస్తూ వారి తాత ముత్తాతల నుండి శిస్తు పన్నులను కడుతూ భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నరు

అట్టి భూములను అన్యాయంగా ఆక్రమంగా విక్రమ్ కుమార్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తమ పేరు మీద మార్చుకొని అపర్ణ,గ్రీన్ మార్క్,రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని, అట్టి భూములలో గిరిజనులకు రానివ్వకుండా గిరిజనులకు ఇబ్బంది పెట్టి భూముల జోలికొస్తే అన్యాయంగా ఆక్రమంగా రౌడీ షీటర్, 307 కేసులు నమోదు చేయించి గిరిజనులకు ఇబ్బందులు గురి చేస్తున్న అపర్ణ గ్రీన్

# ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.





**సత్యమేవ జయతే - హైదరాబాద్** ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష సాంకేతిక రంగంలోని కంపెనీ స్కైరూట్‌తో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకాలు చేశారు.

ఒప్పందం ప్రకారం స్కైరూట్ కంపెనీ తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం కంపెనీ దాదాపు రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఈ ఒప్పందం పట్ల ముఖ్యమంత్రి గారు సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక అంతరిక్ష రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణకు చెందిన యువకులు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించటంతో పాటు, రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు అభినందించారు.

స్కైరూట్ కంపెనీతో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెపుతుందని శ్రీ శ్రీధర్ బాబు గారు అన్నారు. త్వరలోనే హైదరాబాద్ ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు.

తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందని స్కై రూట్ కో-ఫౌండర్ పవన్ కుమార్ చందన గారు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామని చెప్పారు.

# సంగారెడ్డి నాయీ బ్రహ్మణ సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**-నాయీ బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి**

**-రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్**

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి పట్టణ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో నాయీ బ్రాహ్మణులు ఎక్కువగా ఉన్నా రాజకీయంగా అభివృద్ధి సాధించలేదన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధించగలమని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డి పట్టణ కమిటీ నూతన అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంగారెడ్డి పట్టణ గౌరవ అధ్యక్షులుగా దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా రాంజోల్ ప్రభు, సహాయ కార్యదర్శిగా మురహరి, కోశాధికారిగా శేఖర్, ఉప కోశాధికారిగా స్వాగత్ ప్రభు, ప్రచార కార్యదర్శిగా కుమార్, సలహాదారులుగా పెంటయ్య, వీరభద్ర



అంజయ్య, రామచందర్, దుర్గేష్, యూత్ గౌరవ అధ్యక్షులుగా ఆంజనేయులు, అధ్యక్షులుగా చరణ్, ప్రధాన కార్యదర్శిగా రాము, ఉప అధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శిగా సాయికిరణ్, హనుమంతు, కోసడకరి రాజు, ప్రచార కార్యదర్శిగా నితిన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీహరి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఆకాశావేణి, జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం ప్రధాన కార్యదర్శి రాజారామ్ కోశాధికారి సత్యం, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, వీరన్న, జిల్లా మహిళ అధ్యక్షురాలు అనసూయ, జిల్లా యువజన అధ్యక్షులు మరేపల్లి నర్సింహులు, నాయకులు సంగమేష్, రాజు, నిరంజన్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది'..
# ప్రమాణ స్వీకారం తరువాత డోనల్డ్ ట్రంప్ ఏమన్నారు?



అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ మధ్యాహ్నం 12 గంటలకు (భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10:30 గంటలు) ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.విపరీతమైన చలి కారణంగా వేడుకలు క్యాపిటల్ భవనం వెలుపల కాకుండా లోపలే నిర్వహించారు. ఇదే వేదికపై జేడీ వాన్స్ ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ప్రసంగించిన ట్రంప్, అమెరికాకు స్వర్ణయుగం మొదలైందన్నారు. ఈ రోజు నుంచి అమెరికా అభివృద్ధి చెందుతుంది, గౌరవం పొందుతుంది అని ఆయన చెప్పారు.అమెరికా-మెక్సికో సరిహద్దులో జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించే కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. అన్ని చట్టవిరుద్ధమైన ప్రవేశాలు "తక్షణమే నిలిపివేస్తాం" అని ఆయన చెప్పారు. అక్రమ వలసదారులను తిరిగి పంపించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభిస్తుందని ట్రంప్ ప్రకటించారు.అంతకుముందు బైడెన్, ఆయన భార్య జిల్‌లు డోనల్డ్ ట్రంప్, మెలానియాలకు శ్వేతసౌధంలోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ట్రంప్ కుటుంబీకులతో పాటు దిగ్గజ కంపెనీల సీఈవోలు, అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, జార్జ్ డబ్ల్యూ బుష్, బిల్ క్లింటన్ తదితరులు హాజరయ్యారు.టెస్లా అధినేత ఎలాన్ మస్క్, మెటా, అమెజాన్ వ్యవస్థాపకులు మార్క్ జుకర్ బర్గ్, జెఫ్ బెజోస్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, ఆపిల్ కంపెనీ సీఈవో టిమ్ కుక్ తదితరులు హాజరయ్యారు.అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ట్రంప్‌కు బ్రిటన్ కింగ్ చార్లెస్ వ్యక్తిగతంగా అభినందనలు తెలిపారు. ఈ సందేశం యూకే, యూఎస్‌ల మధ్య చిరస్థాయిగా ఉన్న ప్రత్యేక సంబంధాలను ప్రతిబింబిస్తోందని బకింగ్‌హామ్ ప్యాలెస్ తెలిపింది.చివరి రోజు జో బైడెన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమెరికా వైద్య నిపుణులు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ, ఆర్మీ రిటైర్డ్ జనరల్ మార్క్ మిల్లేలకు ముందస్తు క్షమాభిక్ష ప్రకటించారు.అంతేకాదు, క్యాపిటల్ హిల్ అల్లర్ల కేసులో విచారణ జరిపిన హౌస్ కమిటీ సభ్యులతో పాటు, సాక్ష్యం చెప్పిన అధికారులకూ క్షమాభిక్ష ఆదేశాలు జారీచేశారు.వీరిపై ట్రంప్ హయాంలో క్రిమినల్ అభియోగాలు మోపే ప్రమాదం ఉందని బైడెన్ ముందస్తుగా ఉపశమనం కల్పించారు.

బైడెన్ చివరి క్షణాల్లో తన కుటుంబ సభ్యులకు కూడా క్షమాపణలు జారీ చేశారు.'నా కుటుంబం ఎడతెగని దాడులకు, బెదిరింపులకు గురైంది. నన్ను బాధించాలనే అలా చేశారు. ఈ దాడులు ముగుస్తాయని అనుకోవడం లేదు" అని జో బైడెన్ ఒక ప్రకటనలో తెలిపారు."అందుకే జేమ్స్ బి బైడెన్, సారా జోన్స్ బైడెన్, వాలెరీ బైడెన్ ఓవెన్స్, జాన్ టి ఓవెన్స్, ఫ్రాన్సిస్ డబ్ల్యూ బైడెన్‌లను క్షమించడానికి రాజ్యాంగం ప్రకారం నా అధికారాన్ని అమలు చేస్తున్నాను" అని తెలిపారు.తన ప్రమాణ స్వీకారంతో అమెరికాకు మళ్లీ స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు..డోనాల్డ్ ట్రంప్. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్..అమెరికా ఫస్ట్ నినాదంతోనే పనిచేస్తేనని స్పష్టం చేశారు. అమెరికా అనేక ఆటుపోట్లను తట్టుకొని నిలబడిందన్న ట్రంప్.. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందామాఅమెరికాలో స్వర్ణయుగం మొదలైందని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన తొలిసారిగా ప్రసంగించారు. అమెరికా ఎన్నో ఆటుపోట్లు తట్టుకుని నిలబడిందన్నారాయన. 'అమెరికా ఫస్ట్ అనేది నా నినాదం. అనేక సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డాం. దక్షిణ సరిహద్దులో ఎమర్జెన్సీ విధిస్తాం. దేశ సరిహద్దుల రక్షణ ఎంతో ముఖ్యమైనదిగా మారింది. సరిహద్దుల్లో నేరస్తులు పెట్రేగిపోతున్నారు. విద్యావ్యవస్థలో అనేక మార్పులు రావాలి. న్యాయవ్యవస్థను కూడా ఇంకా పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండాలి. దేవుడి దయతో తుపాకీ కాల్పుల నుంచి బయటపడ్డా' అని ట్రంప్ అన్నారు.2025 అమెరికాకు స్వేచ్ఛాయుత సంవత్సరం అని ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని చెప్పారు. గతంలో తుఫాన్లు అమెరికాను అతలాకుతలం చేశాయని.. గడ్డు పరిస్థితులను కూడా ఎదుర్కొని నిలబడ్డామని ట్రంప్ తెలిపారు. అక్రమ వలసలను అరికడతామని.. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ట్రంప్ వెల్లడించారు. .దేశంలోకి నేరగాళ్లు రాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. అమెరికా భూభాగంపై తీవ్రవాద కార్యకలాపాలు జరగకుండా చర్యలుంటాన్నాయన్నారు. నేరాలు చేసే ముఠాలతో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. 'ధరలు తగ్గిస్తాం, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తాం. ఎలక్ట్రిక్ వాహనాలు అధికంగా తయారు చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చడమే కాదు.. పనామా కెనాల్‌ను వెనక్కి తీసుకుంటాం' అని ట్రంప్ స్పష్టం చేశారు.ట్రంప్ 2.0 షురూ అయింది. అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. మొదటి రోజే దూకుడుగా వ్యవహరించారు. తొలిరోజే రికార్డు స్థాయిలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లపై ట్రంప్ సంతకాలు పెట్టారు. అధ్యక్షుడి కార్యాలయంలో ఆసీనులైన వెంటనే సంచలన నిర్ణయాలతో పరిపాలనను మొదలుపెట్టారు డొనాల్డ్ ట్రంప్.%ణశీఖ్రీ‌ంతీబఎజూ%: సంచలన నిర్ణయాలతో డొనాల్ట్ ట్రంప్ పాలన ప్రారంభంప్రమాణ స్వీకారం అనంతరం సంచలన నిర్ణయాలతో డొనాల్ట్ ట్రంప్ పాలన ప్రారంభం అయింది. సుమారు 200 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లు, విధానపరమైన నిర్ణయాలతో తనదైన శైలిలో పాలన షురూ చేశారు. ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ %ఔనూ% నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతేకాదు పారిస్ పర్యావరణ ఒప్పందం నుంచి బయటకు వచ్చారు. మెక్సికో, కెనడా వస్తూత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తెలిపారు. టిక్‌టాక్‌కు మరో 75 రోజులు గడువు ఇస్తూ ట్రంప్ సంతకం చేశారు. 2021 జనవరి ఆరో తేదీన క్యాపిటల్ హిల్‌పై దాడి కేసులో.. తన మద్దతుదారులైన 1500 మందికి క్షమాభిక్ష ప్రసాదిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు.అమెరికా అధ్యక్షత బాధ్యతలు చేపట్టిన అనంతరం కీలక వ్యాఖ్యలు చేశారు ట్రంప్. ఇకపై రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందిపెట్టబోమన్నారు ట్రంప్. తన నాయకత్వంలో అధికార దుర్వినియోగం జరగదని.. న్యాయం, సమానత్వం, నిష్పక్షపాత పరిపాలన అందిస్తానన్నారు. ఇకపై అమెరికాలో రెండు జెండర్లే ఉంటాయని.. స్త్రీలు పురుషులుగానే గుర్తిస్తామన్నారు ట్రంప్. అలాగే అమెరికాలో నివసిస్తున్న అక్రమ వలసదారులకు పుట్టబోయే పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.యుద్ధాలు చేయడం తన విధానం కాదంటున్నారు ట్రంప్. యుద్ధాలు ఆపుతానని తేల్చిచెప్పారు. అంతేకాదు రష్యా-ఉక్రెయిన్ వార్ ఆపేబాధ్యత తీసుకున్నారు. శాంతి సమాధానాల ద్వారా ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు అన్నారు.

మొదటి రోజే పెనుమార్పులకు శ్రీకారం చుట్టబోతున్నట్టు సంకేతాలిచ్చారు డొనాల్డ్ ట్రంప్. ఏకంగా 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు సిద్ధం చేసుకుని.. సంతకాలకు సై అంటున్నారు. వచ్చీరాగానే ట్రంప్ తీసుకోబోయే సంచలన నిర్ణయాలు ఏమై ఉంటాయి..? అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ తొలి రోజే వందకుపైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేస్తారు. మొదటి రోజే రికార్డు స్థాయిలో అధికారిక ఉత్తర్వులపై సంతకం చేస్తారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు ట్రంప్ విక్టరీ ర్యాలీ నిర్వహించారు. వాషింగ్టన్ డీసీలో నిర్వహించిన ఈ ర్యాలీలో ట్రంప్ మద్దతుదారులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ట్రంప్ విక్టరీ ర్యాలీలో స్పెషల్ అట్రాక్షన్ అయ్యారు ఎలాన్ మస్క్. తన కొడుకుతో కలిసి ఎలాన్ మస్క్ హాజరయ్యారు. ట్రంప్ ఆహ్వానించడంతో వేదికను పంచుకున్నారు. అమెరికా సైన్యానికి ట్రంప్ గొప్ప కిక్ ఇచ్చారు. ఐరన్ డోమ్ మిసైల్ డిఫెన్స్ సిస్టమ్‌ని అమెరికాలోనే తయారు చేస్తామన్నారు.నాలుగేళ్ల అమెరికా పతనావస్థకు చరమగీతం పాడబోతున్నామన్నారు ట్రంప్. విఫలమైన, అవినీతిమయమైన పాలనకు ముగింపు పలికామని చెప్పారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు పోప్. వాటికన్ సిటీ నుంచి శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ హయాంలో అమెరికా ప్రభుత్వంతో కలిసి నడుస్తామంటోంది జపాన్ సర్కార్. ట్రంప్ వల్ల రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడుతాయని ఆకాంక్షించారు. ట్రంప్ ప్రమాణ స్వీకారం వేళ వాషింగ్టన్ డీసీలో భారీగా జనం రోడ్ల మీదకు వచ్చారు. సంబరాలకు సిద్ధమయ్యారు ట్రంప్ అభిమానులు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పాలన రావడంతో అమెరికా- మెక్సికో సరిహద్దులో వలసలు తగ్గుముఖం పట్టాయి. ట్రంప్ రాకతో వలసదారులు బోర్డర్ దాటాలంటేనే భయపడిపోతున్నారు.గన్ కల్చర్‌కు పెట్టింది పేరు అమెరికా. మాస్ ఫైరింగ్ జరిగినప్పుడల్లా గన్ కల్చర్‌పై తీవ్ర చర్చలు నడిచినా.. ఆ తర్వాత అగ్రరాజ్యం అంతా సైలెంట్ అవుతుంది. అడపాదడపా జరిగే కాల్పుల్లో మాత్రం ఇండియన్స్, ముఖ్యంగా తెలుగు వారు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. అమెరికాలో ఏడాదిలో తెలుగువారే నలుగురికి పైగా చనిపోయారు. తాజాగా హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో చైతన్యపురి ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన రవితేజ చనిపోయాడు. 2022 మార్చిలో రవితేజ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లాడు. మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ క్రమంలో అమెరికాలోని వాషింగ్టన్ ఏస్‌లో గత రాత్రి ఒక్కసారిగా యువకుడిపై దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన రవితేజ స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు.

గతేడాది నవంబర్ 29న ఖమ్మంకి చెందిన సాయితేజ చికాగోలో దారుణ హత్యకు గురయ్యాడు. %మీా% చదువుతూ షాపింగ్ మాల్‌లో స్టోర్ మేనేజర్‌గా పనిచేస్తున్న సమయంలో సాయితేజపై కాల్పులు జరిపారు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు. దాంతో.. స్పాట్‌లోనే సాయితేజ ప్రాణాలు కోల్పోయాడు. అమెరికాలోని అట్లాంటాలో ప్రవాస భారతీయ ప్రొఫెసర్, వ్యాపారవేత్త అయిన శ్రీరాం సింగ్ 2024 నవంబర్ 22న హత్యకు గురయ్యారు. ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కారులో వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయనను కాల్చి చంపారు. యూపీ తుల్సీపుర్ గ్రామానికి చెందిన ఆయన దశాబ్దాల కిందట అమెరికా వెళ్లి స్థిరపడ్డారు.

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఏరుగొండ రాజేష్ 2024 ఆగస్టు 16న అనుమానాస్పద స్థితిలో చనిపోయాడు. మిసిసిపి రాష్ట్రంలోని డీన్ మెమోరియల్ ఫ్యునరల్ హోమ్‌లో ఉంటూ పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్న రాజేష్ హత్యకు గురయ్యాడని అనుమానించారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన అభిజిత్ కూడా గతేడాది మార్చిలో అమెరికాలో హత్యకు గురయ్యాడు. తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన అభిజిత్.. బోస్టన్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతుండగా.. అదే వర్సిటీ ప్రాంగణంలో గుర్తుతెలియని దుండగులు చేతిలో హత్యకు గురయ్యాడు. మనోళ్ల పరిస్థితి ఇలా ఉంటే.. ప్రపంచ దేశాలకు చెందిన వారి పరిస్థితి ఏంటి?. ట్రంప్ వచ్చాకైనా.. ఈ పరిస్థితి మారుతుందా?. ఇండియన్స్ విషయంలో ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## యుఎస్ విదేశాంగ మంత్రిగా మార్కో రుబియో



వాషింగ్టన్ : ఫ్లోరిడా నుంచి యుఎస్ సెనేటర్ మార్కో రుబియోను విదేశాంగ శాఖ మంత్రిగా సోమవారం ఏకగ్రీవంగా ధ్రువీకరించారు. దీనితో ఆయన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంత్రివర్గంలో ఆమోదముద్ర పొందిన తొలి సభ్యుడు అయ్యారు. టెక్నాలజీ బదలీలకు సంబంధించి జపాన్, ఇజ్రాయెల్, కొరియా, నాటో మిత్ర దేశాలు వంటి యుఎస్ మిత్ర దేశాలతో సమానంగా భారత్‌ను పరిగణించాలని, భూభాగం సమగ్రతకు పెరుగుతున్న ముప్పులకు స్పందనలో భారత్‌కు మద్దతు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్న బిల్లును నిరుడు సెనేటర్‌గా 53 ఏళ్ల రుబియో కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టారు. భారత్‌పై ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా తేలినట్లయితే భద్రతపరమైన సహాయం అందుకోకుండా పాకిస్తాన్‌ను నిషేధించాలని కూడా ఆ బిల్లు కోరింది.ప్రస్తుతం ఉన్న మొత్తం 99 మంది సెనేటర్లూ రుబియోకు అనుకూలంగా వోటు వేశారు.వారిలో రుబియో కూడా ఉన్నారు. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఓహియో నుంచి యుఎస్ సెనేటర్‌గా రాజీనామా చేసిన తరువాత సెనేట్‌లో ప్రస్తుతం ఒక ఖాళీ ఉంది. 2011 జనవరి 3 నుంచి ఫ్లోరిడా నుంచి యుఎస్ సెనేటర్‌గా ఉన్న రుబియోను చైనా విషయంలో దూకుడుగా వ్యవహరించే యుఎస్ సెనేటర్‌గా పరిగణి స్తున్నారు. చైనాలో ప్రవేశించకుండా ఆయనపై నిషేధం ఉంది. చైనా 2020లో రెండు సార్లు ఆయనపై ఆంక్షలు విధించింది. నిఘాపై సెనేట్ సెలక్ట్ కమిటీలో అగ్రశ్రేణి రిపబ్లికన్ సభ్యుడు అయిన రుబియో యుఎస్ విదేశాంగ శాఖ మంత్రి అయిన తొలి లాటినో. సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ చైర్మన్ సెనేటర్ జిమ్ రిష్ 72వ విదేశాంగ శాఖ మంత్రిగా రుబియోను స్వాగతించారు.

## ఆకస్మిక వరదలు..విరిగిపడిన కొండచరియలు:17 మంది మృతి



ఇండోనేషియాకు చెందిన జావా ద్వీపంలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడ్డం చోటుచేసుకోవడంతో 17 మంది చనిపోయారని, ఎనిమిది మంది గల్లంతయ్యారని అధికారులు మంగళవారం తెలిపారు. చనిపోయిన వారి మృత దేహాలను ఇండోనేషియా రెస్క్యూయర్లు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కుండపోత వర్షాలు కురియడంతో నదులు పొంగి చెలియలి కట్టలను దాటి పేకలోంగన్ రీజెన్సీలోని తొమ్మిది గ్రామాలను ముంచెత్తాయి. కొండప్రాంతంలోని కుగ్రామాలలో బురద, బండరాళ్లు, చెట్లు విరుచుకుపడ్డాయి. గల్లంతయిన ఎనిమిది మంది గ్రామస్థుల కోసం రెస్క్యూయర్లు ఇంకా వెతుకుతున్నారని స్థానిక విపత్తు నివారణ మేనేజ్‌మెంట్ సంస్థ అధిపతి బెర్గాస్ కెటుర్‌సని తెలిపారు.వరదలకు బాగా దెబ్బ తిన్న పెటంగక్రియోనో గ్రామం నుంచి 17 మంది మృత దేహాలను రెస్క్యూయర్లు వెలికి తీశారని కూడా ఆయన వివరించారు. పోలీసులు, సైనికులు, రెస్క్యూ వర్కర్లు తవ్వకాల యంత్రాలను ఉపయోగించి తీవ్రంగా శ్రమిస్తున్న దృశ్యాలను టివి రిపోర్టులు చూయించాయి. ఆకస్మిక వరదలు గ్రామస్థులను, వాహనాలను కొట్టుకుపోయేలా చేశాయని, అంతేకాక రెండు వంతెనలను ధ్వంసం చేశాయని జాతీయ విపత్తు నివారణ సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహరి తెలిపారు. అక్టోబర్ నుంచి మార్చి మధ్య కురిసే వానలు ఇండోనేషియాలో వరదలకు, కొండచరియలు విరిగిపడ్డానికి కారకమవుతాయి. ఇండోనేషియా 17000 ద్వీపాల సమూహ దేశం. అక్కడ లక్షలాది మంది ప్రజలు కొండ ప్రాంతాల్లో లేక సారవంత వరద మైదానాల్లో నివసిస్తుంటారు.

## వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెలీ దళాల దాడి



ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్ నగరంలో మంగళవారం భారీ స్థాయిలో సైనిక చర్య ప్రారంభించింది. ఆ దాడిలో కనీసం ఆరుగురు మరణించారని, 35 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. జెనిన్ నగరంలో పాలస్తీనా తీవ్రవాదులపై 'గణనీయ, విస్తృత సైనిక చర్య' ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. హమాస్ 2023 అక్టోబర్ 7న దాడితో గాజాలో యుద్ధం ప్రారంభం కావడానికి ముందే ఇటీవలి సంవత్సరాల్లో జెనిన్‌లో పదే పదే ఇజ్రాయెలీ చొరబాట్లు, తీవ్రవాదులతో తుపాకులతో పోరాటాలు చోటు చేసుకున్నాయి.గాజాలో హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే తాజా దాడి చోటు చేసుకున్నది. ఆ ఒప్పందం ఆరు వారాల పాటు సాగవలసి ఉండడమే కాకుండా ఇజ్రాయెలీ చెరలోని వందలాది మంది పాలస్తీనియన్ల విడుదలకు ప్రతిగా తీవ్రవాదుల వద్ద ఉన్న 33 మంది బందీలకు విముక్తి లభించవలసి ఉంది. ఇజ్రాయెల్ 1967 మధ్యప్రాచ్య యుద్ధంలో వెస్ట్ బ్యాంక్, గాజా, తూర్పు జెరూసలెంలను ఆక్రమించుకున్నది. ఆ మూడు ప్రాంతాలు కలిపి స్వతంత్ర దేశాన్ని పాలస్తీనియన్లు కోరుతున్నారు.

# హమాస్ విడుదల చేసిన ఈ ముగ్గురు ఇజ్రాయెలీ మహిళలు ఎవరు?



హమాస్ నుంచి, 471 రోజుల తర్వాత విడుదలైన ముగ్గురు ఇజ్రాయెలీ మహిళల్లో 24 ఏళ్ల రోమీ గోనెన్ కూడా ఒకరు. తనకు "డ్యాన్స్ చేస్తున్నప్పుడు సంతోషంగా అనిపిస్తుంది" అని చెప్పేవారు. 2023 అక్టోబర్ 7న నోవా ఫెస్టివల్‌పై దాడి జరిగిన సమయంలో, అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తూ హమాస్‌కు బందీగా చిక్కారు రోమీ.వెటర్నరీ నర్సు డొరాన్ స్టీన్‌బ్రెచర్ (31), బ్రిటిష్ - ఇజ్రాయెల్ ద్వంద్వ పౌరసత్వం కలిగిన 28 ఏళ్ల ఎమిలీ దమారీతో పాటు ఆమె కూడా విడుదల అయ్యారు.ఇజ్రాయెల్ - హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం, మొదటి దశలో భాగంగా వీరిని విడుదల చేశారు.హమాస్ ఈ ముగ్గురి పేర్లను ఇజ్రాయెల్‌కు తెలియజేయడంలో ఆలస్యం జరిగింది. దాని కారణంగా కాల్పుల విరమణ అమలు మూడు గంటలపాటు ఆలస్యమైంది. క్షేత్రస్థాయి సాంకేతిక కారణాల వల్ల ఇలా జరిగిందని హమాస్ పేర్కొంది. తర్వాత ఈ ముగ్గురిని విడుదల చేసింది."తను ఎంతో ప్రేమించే, డ్యాన్స్ చేయడం కోసం ఆమె వెళ్లారు" అని ఆమె కుటుంబం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ది హాస్టేజెస్ అండ్ మిస్సింగ్ ఫ్యామిలీస్ ఫోరం తెలిపింది. చదువుకునే రోజుల్లో సోలో ప్రదర్శనలు ఇచ్చేవారని, తర్వాత అద్భుతమైన కొరియోగ్రాఫర్ అయ్యారని పేర్కొంది.హమాస్ దాడి జరిగి సైరన్లు మోగగానే ఆమె తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు. తన కుమార్తెతో చివరిసారి మాట్లాడినప్పుడు కాల్పుల శబ్దాలతో పాటు అరబిక్‌లో అరుపులు వినపడినట్లు ఆమె తల్లి గుర్తు చేసుకున్నారు.రోమీ ఫెస్టివల్ నుంచి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో హమాస్ మిలిటెంట్లు ఆమెపై మెరుపుదాడి చేశారు.గత నవంబర్‌లో ఫోరం విడుదల చేసిన వీడియోలో "ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించే అమ్మాయి, వెలిగిపోతూ ఉండేది, మంచి ఫ్రెండ్" అని వర్ణించారు.నిరుడు మేలో ఆమె సోదరి యామిత్ అష్కెనాజీ రాసిన భావోద్వేగ లేఖను 'ది హాస్టేజెస్ అండ్ మిస్సింగ్ ఫ్యామిలీస్ ఫోరం' ప్రచురించింది. అందులో ఆమెను "మై సన్‌షైన్" అంటూ సంబోధించారు."మా శక్తి కూడా నీకు తోడవ్వాలని కోరుకుంటున్నా. నీ విడుదల కోసం మేం ఇక్కడ పోరాడుతున్న విషయం, నీకు కొంచెమైనా తెలిస్తే బాగుండు. నిన్ను ప్రేమిస్తున్నా, నీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నా, హృదయం బద్దలైంది, అయినా నీ కోసం పోరాడుతున్నా, ఇవన్నీ నీకు తెలియాలని కోరుకుంటున్నా" అని అందులో రాశారు.అంతకుముందు చేసిన పోస్ట్‌లో.. "స్నేహితులందరినీ కలిపి ఉంచే, సున్నితమైన వ్యక్తి, నవ్వించే వ్యక్తి, నవ్వుతూ.. సాయం చేసేందుకు ఎప్పుడూ ముందుండే వ్యక్తి" అని వర్ణించారు.ఆమె స్కూల్‌లో థియేటర్, సినిమా కోర్సులు చేశారు, కానీ జంతువులపై ఆమె పెంచుకున్న ప్రేమ వెటర్నరీ నర్సుగా మార్చింది.2023 నవంబర్‌లో యామిత్ బీబీసీతో మాట్లాడుతూ ఒక కొత్త టాటూ గురించి చెప్పారు. అందులో, "సూర్యుడిలా మనం మళ్లీ ఉదయిస్తాం, అయితే ప్రస్తుతం కొన్ని కిరణాలు కనుమరుగయ్యాయి" అక్టోబర్ 7న జరిగిన దాడి సమయంలో, కిబ్బుట్జ్ క్ఫార్ అజా ప్రాంతంలో 28 ఏళ్ల ఎమిలీ హమాస్‌కు బందీగా దొరికారు.మె విడుదల అవుతున్నారన్న వార్తలు వచ్చిన తర్వాత(ఇప్పుడు విడుదలయ్యారు) ఆమె కుటుంబానికి సన్నిహితులు మాట్లాడుతూ, "471 రోజుల నరకం, కానీ ఈ 24 గంటలు మరో నరకం" అన్నారు."ఎమిలీ తల్లి మాండీ తన కూతురు కనిపించగానే గట్టిగా హత్తుకోవాలని అనుకుంటున్నారంతే. కానీ, అది తన కళ్లతో చూసే వరకూ ఆమెకు నమ్మకం లేదు" అని వారు తెలిపారు.

# అదానీ కొడుకు పెళ్లికి ఎవరెవరు హాజరవుతారు? ఎలా జరగనుంది?




మహా కుంభ్‌లో అదానీ కుటుంబం ఇస్కాన్‌లోని మహాప్రసాద సేవలో పాల్గొన్న తర్వాత లేటే హనుమాన్ ఆలయంలో ప్రార్థనలు చేసింది. ఇక్కడ రోజుకు లక్షకు పైగా ఉచిత భోజన పంపిణీకి అదానీ మద్దతు ఇస్తోంది. గోరఖ్‌పూర్‌లోని ప్రముఖ గీతా ప్రెస్ ముద్రించిన..అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ కుమారుడు జీత్ వివాహం వచ్చే నెలలో జరగనుంది. జీత్ అదానీ 7 ఫిబ్రవరి 2025న దివా షాను వివాహం చేసుకోనున్నారు. అయితే దేశంలోని అత్యంత సంపన్నులలో ఒకరైన గౌతమ్ అదానీ కుమారుడి పెళ్లి ఎలా ఉంటుందనే చర్చ మొదలైంది. అనంత్ అంబానీ పెళ్లి తరహాలో జీత్ పెళ్లికి పలువురు సినీ ప్రముఖులు హాజరవుతారనే చర్చల మధ్య ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంబ మేళాలో పాల్గొన్న గౌతమ్ ఆదానీ కొడుకు జీనత్ పెళ్లి గురించిన సమాచారాన్ని పంచుకున్నారు. మా కార్యకలాపాలు సాధారణ వ్యక్తుల మాదిరిగానే ఉంటాయి. అతని వివాహం చాలా సాదాసీదాగా, పూర్తిగా సాంప్రదాయంగా ఉంటుందని అన్నారు. సూరత్ వజ్రాల వ్యాపారి జైమిన్ షా కుమార్తె దివా షాతో వివాహం జరుగనుంది. ఫిబ్రవరి 7న తన కుమారుడి వివాహాన్ని అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయన వెంట ఆయన భార్య ప్రీతి అదానీ, కుమారులు కరణ్, జీత్, కోడలు పరిధి, మనవరాలు కావేరి ఉన్నారు. ఇస్కాన్ పండల్ వద్ద భండార్ సేవ చేసిన ఆయన త్రివేణి సంగమంలో పూజలు చేసిన అనంతరం ప్రసిద్ధ బడే హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సంవత్సరం, అదానీ గ్రూప్, ఇస్కాన్, గీతా ప్రెస్‌ల సహకారంతో కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు చురుకుగా సేవలు అందిస్తోంది. ఈ బృందం ఇస్కాన్ భాగస్వామ్యంతో ప్రతిరోజూ 1 లక్ష మంది భక్తులకు మహాప్రసాదాన్ని పంపిణీ చేస్తోంది. గీతా ప్రెస్‌తో 1 కోటి హారతి సేకరణలను అందిస్తోంది.మహా కుంభ్‌లో అదానీ కుటుంబం ఇస్కాన్‌లోని మహాప్రసాద సేవలో పాల్గొన్న తర్వాత లేటే హనుమాన్ ఆలయంలో ప్రార్థనలు చేసింది. ఇక్కడ రోజుకు లక్షకు పైగా ఉచిత భోజన పంపిణీకి అదానీ మద్దతు ఇస్తోంది. గోరఖ్‌పూర్‌లోని ప్రముఖ గీతా ప్రెస్ ముద్రించిన కోటి ప్రార్థన పుస్తకాలను కూడా అదానీ అందజేస్తోంది. గత ఏడాది జూలైలో ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ చిన్న కుమారుడి వివాహానికి ప్రపంచ ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపార ప్రముఖులు హాజరయ్యారు. 29 ఏళ్ల రాధికా మర్చంట్‌తో అనంత్ అంబానీ వివాహం నాలుగు నెలల పాటు జరిగిన వివాహానికి ముందు జరిగిన విలాసవంతమైన పార్టీలను మెటా మార్క్ జుకర్‌బర్గ్, మైక్రోసాఫ్ట్ బిల్ గేట్స్‌లు పాల్గొన్నారు. పాప్-స్టార్ రిహన్న మార్చి 2024లో ప్రతి వివాహ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు.

## వ్యాపారం

# మీ ఫోన్‌లోని ఏ సోషల్ మీడియా యాప్ ఎక్కువ డేటాను ఉపయోగిస్తుందో తెలుసా?




%uవఎష్ట్ర చీవషం%: మీరు కొన్ని సులభమైన చిట్కాలను అనుసరించడం ద్వారా మీ డేటాను సేవ్ చేసుకోవచ్చు. డేటా త్వరగా తగ్గిపోవడానికి గూగుల్ ప్లే స్టోర్ కూడా ఒక ప్రధాన కారణం. ఆటో అప్‌డేట్ ఫీచర్ ఫోన్‌లోని యాప్‌లను ఎప్పటికప్పుడు ఆటోమేటిక్‌గా అప్‌డేట్ చేస్తుంది. దీని వల్ల..

ఇంటర్నెట్ లేకుండా స్మార్ట్‌ఫోన్లు ఉపయోగించలేని పరిస్థితి ఇప్పుడు వచ్చింది. నెట్ లేకపోతే నిర్దిష్ట ప్రయోజనాల కోసం మాత్రమే స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించవచ్చు. అదే సమయంలో మొబైల్ రీఛార్జ్ ప్లాన్ ధరలు కూడా ఈరోజు విపరీతంగా పెరిగాయి. అటువంటి పరిస్థితిలో ఫోన్‌లో డేటా వినియోగం గురించి జాగ్రత్తగా ఉండటం మరింత ముఖ్యమైనది. అలాగే ఫోన్‌లో డేటా వినియోగం గురించిన సమాచారం ఉండటం వల్ల డేటాను సక్రమంగా ఉపయోగించడంలో సహాయపడుతుంది.

మీ ఫోన్‌లో ఏయే యాప్‌లు ఎక్కువగా డేటాను ఉపయోగిస్తాయో మీరే తెలుసుకోవచ్చు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఫోన్ సెట్టింగ్‌లలో అత్యధికంగా డేటా వినియోగించే యాప్‌లను గుర్తించగలరు. ఎలాగో చూద్దాం.

ముందుగా ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి.

ఇప్పుడు మీరు డేటా వినియోగ ఎంపికకు వెళ్లాలి.

ఇప్పుడు ఫోన్‌లోని యాప్‌ల లిస్ట్ ఓపెన్ అవుతుంది.

ఈ జాబితాలో అత్యధిక డేటాను ఉపయోగించే యాప్ ఎగువన కనిపిస్తుంది.మీరు ఈ జాబితాలో ఏదైనా ఉపయోగించని యాప్‌ని చూసినట్లయితే, యాప్‌పై నొక్కడం ద్వారా మీరు మొబైల్ డేటాను నిలిపివేయవచ్చు.అయితే, యాప్ కోసం మొబైల్ డేటాను నిలిపివేయడం వలన యాప్ ఆన్ చేసిన తర్వాత కూడా ఇంటర్నెట్‌ని ఉపయోగించకుండా నిరోధించబడుతుంది. యాప్ ఆఫ్‌లైన్ నెట్‌లాగే పనిచేస్తుంది.

ఏ సోషల్ సైట్ యాప్‌లు ఫోన్ డేటాను ఉపయోగిస్తాయి?: మీరు మీ ఫోన్‌లో వాట్సాప్‌ని ఉపయోగిస్తుంటే, మీరు ఖచ్చితంగా ఈ యాప్‌ను జాబితాలో అగ్రస్థానంలో కనుగొంటారు. వాట్సాప్ ఫోన్‌లో ఉన్న చాలా డేటాను ఉపయోగిస్తుంది. అంతేకాకుండా, %×అర్ఘుస్త్రతీథుఎ% మొదటి లేదా రెండవ స్థానంలో కూడా కనిపిస్తుంది. ఈరోజు చాలా మంది ఈ రెండు యాప్‌లను ప్రతి గంటకు కనీసం 5-8 సార్లు ఓపెన్ చేసి వాడుతున్నారు. ఇవి కాకుండా, హాట్‌స్టార్, ఆన్‌లైన్ షాపింగ్ యాప్‌లు ఫోన్‌లోని చాలా డేటాను వినియోగిస్తాయి.

అలాగే, మీరు కొన్ని సులభమైన చిట్కాలను అనుసరించడం ద్వారా మీ డేటాను సేవ్ చేసుకోవచ్చు. డేటా త్వరగా తగ్గిపోవడానికి గూగుల్ ప్లే స్టోర్ కూడా ఒక ప్రధాన కారణం. ఆటో అప్‌డేట్ ఫీచర్ ఫోన్‌లోని యాప్‌లను ఎప్పటికప్పుడు ఆటోమేటిక్‌గా అప్‌డేట్ చేస్తుంది. దీని వల్ల డేటా కూడా చాలా త్వరగా అయిపోతుంది. అందుకే దాన్ని ఆఫ్ చేయండి.

# భారత్ కంటే ఇంగ్లాండ్ ఆటగాళ్లపైనే భారీగా కాసుల వర్షం.. కారణం ఏంటో తెలుసా?




: జనవరి 22 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉంటే, టీ-20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌కు ఇరు జట్ల ఆటగాళ్లు అందుకున్న ఫీజుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. టీ-20 సిరీస్‌లో ఏ జట్టు ఆటగాళ్లు ఎక్కువ సంపాదిస్తారో చూద్దాం..

భారత్, ఇంగ్లండ్ క్రికెట్ జట్ల మధ్య జనవరి 22 నుంచి వెంటనే క్రికెట్ ప్రారంభం కానుంది. బుధవారం నుంచి ఇరు జట్ల మధ్య టీ-20 సిరీస్ జరగనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ కోల్‌కతా వేదికగా జరగనుంది. ముంబైలోని చారిత్రాత్మక వాంఖడే స్టేడియంలో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ పొట్టి ఫార్మాట్‌తో క్రికెట్ అభిమానులను అలరించేందుకు ఇరుజట్లు సిద్ధమయ్యాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్ కారణంగా ఇరు జట్ల ఆటగాళ్లకు భారీగా డబ్బు ఖర్చువుతోంది. ఇటువంటి పరిస్థితిలో, టీ20 సిరీస్ కోసం భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య ఏ జట్టుకు ఎక్కువ డబ్బు లభిస్తుందో చూద్దాం.

భారత్, ఇంగ్లండ్ క్రికెట్ జట్ల మధ్య జనవరి 22 నుంచి వెంటనే క్రికెట్ ప్రారంభం కానుంది. బుధవారం నుంచి ఇరు జట్ల మధ్య టీ-20 సిరీస్ జరగనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ కోల్‌కతా వేదికగా జరగనుంది. ముంబైలోని చారిత్రాత్మక వాంఖడే స్టేడియంలో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ పొట్టి ఫార్మాట్‌తో క్రికెట్ అభిమానులను అలరించేందుకు ఇరుజట్లు సిద్ధమయ్యాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్ కారణంగా ఇరు జట్ల ఆటగాళ్లకు భారీగా డబ్బు ఖర్చువుతోంది. ఇటువంటి పరిస్థితిలో, టీ20 సిరీస్ కోసం భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య ఏ జట్టుకు ఎక్కువ డబ్బు లభిస్తుందో చూద్దాం.ఇంగ్లండ్ మరియు వేల్స్ (క్రికెట్ బోర్డు) ప్రపంచంలోని మూడవ అత్యంత సంపన్న క్రికెట్ బోర్డు. రూ.492 కోట్ల (సుమారు 59 మిలియన్ డాలర్లు) ఆస్తులు ఎవరికి ఉన్నాయి. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తన ఆటగాళ్లకు అన్ని ఫార్మాట్లకు వేర్వేరు మ్యాచ్ ఫీజులను చెల్లిస్తుంది. టీ-20 ఇంటర్నేషనల్ గురించి మాట్లాడితే, ఇంగ్లండ్ ఆటగాళ్లు ఒక మ్యాచ్ నుంచి 4500 పౌండ్లు (రూ. 4.55 లక్షలు) సంపాదిస్తారు.ఇంగ్లండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డు ప్రపంచంలోని మూడవ అత్యంత సంపన్న క్రికెట్ బోర్డు. రూ.492 కోట్ల (సుమారు 59 మిలియన్ డాలర్లు) ఆస్తులు ఎవరికి ఉన్నాయి. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తన ఆటగాళ్లకు అన్ని ఫార్మాట్లకు వేర్వేరు మ్యాచ్ ఫీజులను చెల్లిస్తుంది. టీ-20 ఇంటర్నేషనల్ గురించి మాట్లాడితే, ఇంగ్లండ్ ఆటగాళ్లు ఒక మ్యాచ్ నుంచి 4500 పౌండ్లు (రూ. 4.55 లక్షలు) సంపాదిస్తారు.లోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు. బీసీసీఐ ఆస్తుల విలువ దాదాపు 2.25 బిలియన్ డాలర్లు (రూ. 18,700 కోట్లు). టీమ్ ఇండియా ఆటగాళ్ల టీ-20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఫీజు గురించి మాట్లాడుకుంటే.. ఇంగ్లండ్ ఆటగాళ్లతో పోలిస్తే ఇది తక్కువ. టీ20 మ్యాచ్‌కు భారత ఆటగాళ్లకు రూ.3 లక్షలు చెల్లిస్తారు.

భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు. బీసీసీఐ ఆస్తుల విలువ దాదాపు 2.25 బిలియన్ డాలర్లు (రూ. 18,700 కోట్లు). టీమ్ ఇండియా ఆటగాళ్ల టీ-20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఫీజు గురించి మాట్లాడుకుంటే.. ఇంగ్లండ్ ఆటగాళ్లతో పోలిస్తే ఇది తక్కువ. టీ20 మ్యాచ్‌కు భారత ఆటగాళ్లకు రూ.3 లక్షలు చెల్లిస్తారు.టీ20 సిరీస్‌లో భారత్‌కు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నాడు. ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్. ప్రస్తుతం కోల్‌కతాలో భారత్, ఇంగ్లండ్ క్రికెట్ జట్లు ఉన్నాయి. కోల్‌కతాలో తొలి టీ20 జనవరి 22న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. దీని తర్వాత జనవరి 25న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో రెండో టీ20 మ్యాచ్ జరగనుంది.

## క్రీడలు

# తండ్రికి స్పోర్ట్స్ బైక్ గిఫ్ట్ ఇచ్చిన టీమిండియా ఫినిషర్! ధర తెలిస్తే షాక్ అవ్వాల్సిందే





రింకూ సింగ్, కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్, తన తండ్రికి రూ. 3.19 లక్షల విలువైన బైక్ బహుమతిగా ఇచ్చి అభిమానులను ఆశ్చర్యపరిచాడు. అతని తండ్రి పూర్వం వంట గ్యాస్ సిలిండర్ల డెలివరీ చేస్తే, ఇప్పుడు రింకూ భారత క్రికెట్ లో ప్రముఖుడై, కుటుంబాన్ని ఆర్థికంగా స్థిరపరచడంలో కీలక పాత్ర పోషించాడు. రింకూ త్వరలో సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌తో వివాహం చేసుకోబోతున్నాడు. ఆయన కుటుంబానికి ఇచ్చే ప్రాధాన్యత, నిస్వార్థతతో అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించాడు.

కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ తన వినయపూర్వకత, కష్టసాధకత, కుటుంబానికి ఇచ్చే ప్రాధాన్యత ద్వారా అభిమానులను ముగ్ధులను చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి చెందిన రింకూ, తన కుటుంబాన్ని కష్టకాలం నుంచి బయటపడేయడమే కాకుండా, వారి కలల్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషించాడు.తన తండ్రి ఖాంచంద్ సింగ్, ఒకప్పుడు వంట గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే చిన్న పని చేసేవారు. ఇప్పుడు రింకూ భారత క్రికెట్‌లో ఒక ప్రముఖమైన పేరు అయినప్పటికీ, అతని తండ్రి ఇంకా ప్రతిరోజు తన పనిని చేయడం ఆపలేదు. ఇటీవల, రింకూ తన తండ్రికి రూ. 3.19 లక్షల విలువైన కవాసకి నింజా బైక్‌ను బహుమతిగా ఇచ్చాడు. ఈ బైక్‌పై తన తండ్రి వీధుల్లో సులభంగా రైడ్ చేయడం చూసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వినూత్న బహుమతిపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు.

రింకూ సింగ్ త్వరలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎంపీ ప్రియా సరోజ్‌ను వివాహం చేసుకోబోతున్నారని సమాచారం. జనవరి 16న అలీగఢ్‌లో ఇరుకుటుంబాల మధ్య చర్చలు జరిగాయి. ప్రియా తండ్రి, ఎస్పీ ఎమ్మెల్యే తుఫానీ సరోజ్ ఈ వివాహానికి ఇరు కుటుంబాల సమ్మతి ఉందని వెల్లడించారు. నిశ్చితార్థం లక్నోలో జరగనుండగా, పెళ్లి తేదీలు త్వరలో ప్రకటిస్తారు.

రింకూ సింగ్ తన వినయం, నిస్వార్థతతో అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. దేశంలోని పలు కోట్ల అభిమానులు అతనిని డౌన్ టు ఎర్త్ వ్యక్తిగా గౌరవిస్తారు.తాజాగా ఒక కార్యక్రమంలో రింకూ వెయిటర్లకు డబ్బు పంపిణీ చేస్తూ కనిపించారు. ఈ చిన్నపాటి పని ఆయన గొప్ప మనసుని ప్రతిబింబిస్తుంది.

# కొత్త పెళ్లి కూతురిలా ముస్తాబైన మహా కుంభమేళా రాత్రి వేళ ఆ అద్భుత చిత్రాలు చూడతరమా..!







ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. ఇప్పుడు జరుగుతున్న మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు అందంగా ముస్తాబైన నవ వధువులా కనిపిస్తోంది.
మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్దఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రధానంగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రధానంగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు.
క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు-రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి.
క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు-రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి.
హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు.
హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు.
ఆ ప్రత్యేక సమయాన్ని బృహస్పతీ సూర్యచంద్రుల కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. వీటి ఆధారంగానే కుంభమేళాను రెండు రకాలుగా జరుపుతారు. అవే అర్ధ కుంభమేళా, మహాకుంభమేళా. అర్ధ కుంభమేళాని ఆరేళ్లకోసారి చేస్తారు. మహా కుంభమేళా పన్నెండేళ్లకోసారి వస్తుంది. ఈ పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాను మాత్రం దేవతల గురువైన బృహస్పతి కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభమేళానే.
ఆ ప్రత్యేక సమయాన్ని బృహస్పతీ సూర్యచంద్రుల కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. వీటి ఆధారంగానే కుంభమేళాను రెండు రకాలుగా జరుపుతారు. అవే అర్ధ కుంభమేళా, మహాకుంభమేళా. అర్ధ కుంభమేళాని ఆరేళ్లకోసారి చేస్తారు. మహా కుంభమేళా పన్నెండేళ్లకోసారి వస్తుంది. ఈ పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాను మాత్రం దేవతల గురువైన బృహస్పతి కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభమేళానే.
ఈ మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు అందంగా ముస్తాభైన నవ వధువులా కనిపిస్తోంది.
ఈ మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు అందంగా ముస్తాభైన నవ వధువులా కనిపిస్తోంది.
రాత్రిపూట ఆకాశం నుండి తీసిన మహా కుంభమేళ ఫోటోలు నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. ఆ దృశ్యం ఎంత అందంగా, మనోహరంగా ఉందో మాటల్లో చెప్పలేం. కళ్లతో చూడాల్సిందే..మహాకుంభమేళా ఏర్పాట్లు పగటిపూట మాత్రమే కాదు.. రాత్రిపూట కూడా ప్రజల్లో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా మిగిలిపోతుందనే చెప్పాలి. ప్రయాగ్‌రాజ్‌లోని ఈ కుంభమేళ ప్రాంతంలోని ఈ మైదానం తనలో దాచిపెట్టిన ఒక అద్భుతమైన, అందమైన కథను చెబుతున్నట్లుగా ఉంది. ఈ చిత్రాలను చూస్తుంటే.. మీ గుండెల్లోనూ 'హర్ హర్ గంగే' అనే నామం జపిస్తుంటుంది..
రాత్రిపూట ఆకాశం నుండి తీసిన మహా కుంభమేళ ఫోటోలు నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. ఆ దృశ్యం ఎంత అందంగా, మనోహరంగా ఉందో మాటల్లో చెప్పలేం. కళ్లతో చూడాల్సిందే..మహాకుంభమేళా ఏర్పాట్లు పగటిపూట మాత్రమే కాదు.. రాత్రిపూట కూడా ప్రజల్లో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా మిగిలిపోతుందనే చెప్పాలి. ప్రయాగ్‌రాజ్‌లోని ఈ కుంభమేళ ప్రాంతంలోని ఈ మైదానం తనలో దాచిపెట్టిన ఒక అద్భుతమైన, అందమైన కథను చెబుతున్నట్లుగా ఉంది. ఈ చిత్రాలను చూస్తుంటే.. మీ గుండెల్లోనూ 'హర్ హర్ గంగే' అనే నామం జపిస్తుంటుంది..

# ప్రియాంక గాంధీ 'స్త్రీ శక్తి': మల్లికార్జున్ ఖర్గే

లోక్‌సభ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా 'స్త్రీ శక్తి'కి ప్రతినిధి అని అభివర్ణించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమెను బ్రిటిష్ వారిపై పోరాడిన దిగ్గజాలు కిట్టూరు రాణి చెన్నమ్మ, 'ఝాన్సీ కి రాణి' లక్ష్మీ బాయ్‌లతో పోల్చారు. ఆయన రాహుల్ గాంధీని 'యువ శక్తి'కి ప్రతీకగా శ్లాఘించారు. బెలగావిలో 'గాంధీ భారత్' కార్యక్రమంలో ఖర్గే ప్రసంగిస్తూ, బెలగావిలో నిర్వహించిన ఏకైక కాంగ్రెస్ సమావేశం శతవార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలియజేశారు. మహాత్మా గాంధీ 1924లో వృద్ధ పార్టీ అధ్యక్షునిగా బెలగావి సమావేశానికి అధ్యక్షత వహించారు. 'కిట్టూరు రాణి చెన్నమ్మ' ఉంటే ఆమె ప్రియాంక గాంధీ. 'ఝాన్సీ కి రాణి' ఉంటే ఆమె ప్రియాంక గాంధీ. ప్రియాంక ఎంతో దృఢచిత్తురాలు. రాజీవ్ గాంధీ హత్య అనంతరం ఆమె కుటుంబానికి స్థిరత్వం తెచ్చారు.మాకు (ప్రియాంక గాంధీలో) స్త్రీ శక్తి, రాహుల్ గాంధీలో యువ శక్తి ఉన్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ఇతివృత్తంగా గల ఈ కార్యక్రమం ఇటీవల రాజ్యసభలో భారత రాజ్యాంగాన్ని, దాని రూపశిల్పి బిఆర్



అంబేద్కర్‌ను 'అవమానించినందుకు' కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను లక్ష్యంగా చేసుకున్నది. కేంద్ర మంత్రి ఆ ఆరోపణను 'అబద్ధం'గా తోసిపుచ్చారు. 'భారత్ కోసం జీవించాలని, భారత్ కోసం మరణించాలని కోరుకుంటున్నాను' అని బెలగావిలో గాంధీజీ చేసిన ప్రముఖ ప్రకటనను ఖర్గే గుర్తు చేశారు. గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే హిందుత్వ సిద్ధాంతకర్త వినాయక్ దామోదర్ సావర్కార్ శిష్యుడు అని ఖర్గే అన్నారు. గాంధీ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా గౌరవం ప్రదర్శిస్తున్నా వారు వాస్తవంగా గాడ్సేను పూజిస్తారని ఆయన ఆరోపించారు. జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార పటేల్ మధ్య, గాంధీ. అంబేద్కర్ మధ్య విభేదాలు ఉన్నాయని ఆరోపిస్తూ బిజెపి 'ఒక నాటకం ఆడుతోంది' అని కూడా ఖర్గే విమర్శించారు. అంబేద్కర్ ఓడిపోయేలా చేసి ఆయనను కాంగ్రెస్ అవమానించిందన్న బిజెపి ఆరోపణను ఖర్గే తోసిరాజంటూ, అంబేద్కర్ తన మిత్రుడు కమలాకాంత్‌కు రాసినట్లుగా పేర్కొంటున్న ఒక లేఖను జనానికి చూపారు. సావర్కార్, ఎస్ఎ డాంగే తన ఓటమికి బాధ్యులని అంబేద్కర్ ఆ లేఖలో రాశారని ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో అంబేద్కర్ విజయానికి తోడ్పడింది కాంగ్రెసేనని ఖర్గే చెప్పారు. దేశంలో మసీదుల సర్వేల గురించి ఖర్గే ప్రస్తావిస్తూ, 'బిజెపి, ఆర్ఎస్ఎస్ మసీదుల దిగువన ఆలయాల ఆచూకీ తీస్తున్నాయి. అవి ఎందుకు ఆ పని చేస్తున్నాయి? అది దేశ సమైక్యతకు ప్రమాదకరం కనుక అవి పశ్చాత్తాపం చెందుతాయి' అని ఖర్గే అన్నారు.

## వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు 85 వేల ఉద్యోగాలు.. కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి



వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్ చాలా స్పెషల్ అని చెప్పవచ్చు. ఎందుకంటే దేశ అభివృద్ధికి హితోధికంగా తోడ్పడే కీలక ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు జరగనున్నాయి. తద్వారా దేశ ప్రగతి మునుముందుకు సాగడంతోపాటు.. పెద్ద ఎత్తున దేశ యువతకు ఉద్యోగాలు సైతం సృష్టించడం సాధ్యపడుతుంది..మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది.
సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ (%ూూ×%) పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ (%జజడదీ%) సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది. బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

## ఆ రోజు మహా కుంభమేళకు ప్రధాని మోదీ..! రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, హెూంమంత్రి.. ఇదే వారి షెడ్యూల్..!!



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు. అలాగే, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా ..ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళకు రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరవుతారని తెలిసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు.ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హెూంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సమయంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

## లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సైఫ్ అలీ ఖాన్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ మంగళవారం లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. ఆయనని జనవరి 16న బంగ్లాదేశీ దుండగుడు ఆయన ఇంట్లోనే పలుమార్లు పొడిచి గాయపరిచాడు. దాంతో ఆసుపత్రిలో చేరిన ఆయన ఐదు రోజులుగా ఆసుపత్రిలోనే ఉండి చికిత్స పొందారు. సైఫ్ అలీ ఖాన్‌కు ఎమర్జెన్సీ సర్జరీ జరిగింది. సైఫ్ అలీ ఖాన్‌కు మూడు గాయాలయ్యాయని, రెండు ఆయన చేతి మీద, ఒకటి ఆయన మెడ మీద కాగా,అతి పెద్ద గాయం ఆయన వెన్నెముక భాగానికి అయిందని డాక్టర్లు వెల్లడించారు. ఆయన వెన్నెముకలో ఉండిపోయిన పదునైన వస్తువును డాక్టర్లు తొలగించి చికిత్స చేశారు. సైఫ్ అలీ ఖాన్ త్వరగా కోలుకున్నారు. జనవరి 17న ఇంటెన్సివ్ కేర్ యూనిట్ నుంచి మార్చారు. ఇదిలావుండగా నటుడిపై దాడికి పాల్పడిన బంగ్లాదేశీ దుండగుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మొహమ్మద్ రొహిల్లా అమీన్ ఫకీర్‌ను పోలీసులు ఆదివారం థానేలో అరెస్టు చేశారు.